# కర్నూలు | నంద్యాల వార్త





8 ఏప్రిల్ , 2023 | శనివారం | పేజీలు 4


# జాయింట్ కలెక్టర్‌గా భాధ్యతలు చేపట్టిన వికాస్ మర్మత్.

**కర్నూలు ఏప్రిల్ 7,ప్రభాత వార్త :** వికాస్ మర్మత్ కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా భాధ్యతలు చేపట్టారు. శుక్రవారం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు నూతన జాయింట్ కలెక్టర్ వికాస్ మర్మత్ బదిలీపై వెళ్తున్న జాయింట్ కలెక్టర్ రామసుందర్ రెడ్డి నుండి బాధ్యతలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కడప జిల్లాలో ట్రైనీ కలెక్టర్ గాను, శ్రీకాకుళం జిల్లా టెక్కలి లో సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వహించి అడిషనల్ డైరెక్టర్ గ్రామ సచివాలయ, వార్డు సెక్రటరీ డిపార్ట్ లో విధులు నిర్వహించానని. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు జేసీ రామసుందర్ రెడ్డి నుండిబాధ్యతలు స్వీకరించానని అన్నారు. అంతకుముందు కలెక్టర్ పి కోటేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసి కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించానని అన్నారు. రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ వాసి అయిన వికాస్ మర్మత్ కాన్పూర్ ఐఐటీలో 2017లో బీటెక్ పూర్తి చేసి సోషియాలజీ ఆప్షనల్ గా 2018లో ఐఏఎస్ ఎంపిక అయినానని. మొదటి ప్రయత్నంలోనే 473 దేశస్థాయిలో ర్యాంకు సాధించి ఐఏఎస్ అర్హత సాధించానని. రాజస్థాన్ రాష్ట్రం నుంచి ఐఏఎస్ కు ఎంపికైన తనను ఆంధ్రప్రదేశ్ క్యాడర్ కు ఐఏఎస్ అధికారిగా కేటాయించారన్నారు. వీరి తండ్రి గుజరాత్ రాష్ట్రంలో గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ డిపార్ట్మెంట్లో అధికారిగా పనిచేస్తున్నారు.



కర్నూల్ డిఆర్ఓ నాగేశ్వరరావు, ఆర్డిఓ హరి ప్రసాద్, కర్నూల్ తహసిల్దార్ శివ రాముడు తదితరులు జాయింట్ కలెక్టర్ కు స్వాగతం పలికారు

# తవ్వుకో.. దోచుకో..!



- అక్రమంగా ఇసుకను తరలిస్తూ జేబులు నింపుకుంటున్న వైనం
- లొసుగులను ఆధారంగా చేసుకుని ఖజానాకు గండి
- నదితీర ప్రాంతాల్లో ఇష్టారీతిన ఇసుక తవ్వకాలు
- పరిమితికి మించి టిప్పర్‌ల్లో ఇసుక తరలింపు
- ఒక్క పర్మిషన్‌పై..నాలుగైదు టిప్పర్‌ల్లో ఇసుక రవాణా.?
- చోద్యం చూస్తున్న అధికారులు


• వివరాలు 2లో


**ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. అనుమతులు లేకుండా నదుల్లోని పెద్ద రీజ్‌ల నుంచి భారీ ఎత్తున ఇసుక అక్రమంగా తరలిపోతోంది. చిన్న ఇల్లు కట్టుకునే వారికి ఒక లారీ ఇసుక దొరకడమే కష్టమైతే..మరోవైపు అక్రమార్కులు రాత్రీపగలూ తేడా లేకుండా వందలకొద్దీ టిప్పర్‌లతో ఇసుక తరలిస్తున్నారు. పేరుకు ఏదో ప్రభుత్వ పథకానికో, మరేదో స్కీమ్‌కో అని అనుమతులు తీసుకోవడం టిప్పర్‌లో పరిమితికి మించి ఇసుక నింపి తరలించడం..తీసుకెళ్లి బహిరంగ మార్కెట్లో అడ్డగోలు ధరలకు విక్రయించుకోవడం పరిపాటిగా మారింది. నదితీర ప్రాంతాల్లో టిప్పర్‌ల ద్వారా రాత్రివేళ కూడా ఇష్టమొచ్చినట్టు ఇసుక తవ్వేస్తున్నారు. ఇసుక తరలించే కొన్ని టిప్పర్‌లకు నంబర్లు కూడ లేకపోవడం గమనార్హం. యధేచ్ఛగా సాగుతున్న ఇసుక దందాపై వార్త అందిస్తున్న కథనం..**

**ఎమ్మిగనూరు క్రైం ప్రభాతవార్త:**

సులువుగా డబ్బు సంపాదించడానికి అలవాటు పడిన అక్రమార్కులు ఇసుకను దాచుకోని.. దోచుకుంటున్నారు. అందులో భాగంగా ఎమ్మిగనూరు నియోజక వర్గంలోని నదితీర ప్రాంతాల నుంచి రాత్రి..పగలు తేడా లేకుండా ఇసుక రీచ్‌ల నుంచి తవ్వి ఇసుకను టిప్పర్‌ల ద్వార పట్టణ శివారు ప్రాంతాల్లో డంప్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ప్రతిరోజు ఇక్కడ నుంచి దాదాపుగా వందకుపైగా టిప్పర్‌లతో ఇసుక రవాణతో రద్దీ తీవ్రంగా పెరిగినట్లు సమాచారం. సాయంత్రం ఆరు గంట నుంచి తెల్లవారే వరకు ఇసుక రవాణా జరుగుతోంది. రాత్రి సమయంలో రవాణా అయ్యే కొన్ని ఇసుక టిప్పర్‌లకు ఏలాంటి అనుమతులు ఉండటం లేదని తెలుస్తుంది. తెల్లవారు జామున ఏవరు ఉండరని తెలుసుకున్న ఇసుక మాఫియా అడ్డదారిలో ఇసుకను తరలించిసోమ్ము చేసుకుంటున్నారు .ప్రభుత్వం పలు పట్టణాల్లో, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పేరుతో ఇసుకను అడ్డదారిలో మళ్లిస్తున్నట్లు సమాచారం. అక్రమంగా ఇసుక రవాణ చేసి రహస్య ప్రాంతాల్లో డంప్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రిపగలు అనే తేడాలేకుండా ఇసుకను తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు మట్టిని తవి వ్ఫిల్టర్ బెడ్‌ల ద్వారా కృతిమ ఇసుకను తయారు చేస్తూ విక్రయాలు చేస్తున్నారు.ఫలితంగా నెలకు లక్షల్లో అక్రమార్జనను పొందుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంకుతోడు క్షేత్రసాయిలో స్థానిక నేతలు, పలువురి అధికారుల అండదండలతో ఇసుక మాఫియా వ్యాపారం మూడుపువ్వులు.. ఆరు కాయలు వలే సాగుతోంది. రాత్రిపగలు అనేతేడా లేకుండా నదులు, ఫిల్డర్ బెడ్‌ల ద్వారా ఇసుకను తరలిస్తూ రహస్య ప్రాంతాల్లో ఇసుక డంప్‌లను నిల్వలు చేస్తున్నట్లు సమాచారం. అయితే కొంతమంది టిప్పర్‌ల యాజమా న్యం మాత్రం ప్రభుత్వానికి ఏలాంటి చలాన చెల్లించకుండా అక్రమంగా నదుల ద్వార రాత్రికి రాత్రే ఇసుక రవాణ చేసి సొమ్ము చేసుకుంటు న్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# జిల్లా అధికారుల బదిలీ..!

## నూతన కలెక్టర్‌గా ఎస్ సృజన

: నూతన జాయింట్ కలెక్టర్ గా వికాస్ మర్మట్
: కలెక్టర్ కోటేశ్వరరావు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్‌గాబదిలీ
ప.గో జిల్లా జేసీగా రామసుందర్ రెడ్డి
: కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ పంచాయతీరాజ్ శాఖకు బదిలీ



**కర్నూలు జిల్లాలో ఉన్నతాధికారులు బదిలీ అయ్యారు. జిల్లాలో ఉన్న ముగ్గురు ఐఏఎస్ అధికారులు ఒకేసారి బదిలీ కావడం గమనార్హం. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ముగ్గురిని బదిలీ చేస్తూ గురువారం అర్ధరాత్రి రాష్ట ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.**

**కర్నూలు, ఏప్రిల్ 7, ప్రభాత వార్త :** కర్నూలు జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావును రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కమిషనరేట్లో డైరెక్టర్ గా నియమించింది. ఆ స్థానంలో 2013 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఎస్ సృజనని నియమించారు. ప్రస్తుతం ఆమె పరిశ్రమల శాఖ డైరెక్టర్ గా పనిచేస్తున్నారు. వీరి స్వస్థలం చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి పక్కన ఉన్నటువంటి పూడి గ్రామం.కర్నూలు సృజన 2012లో గ్రూప్ -1 కు ఎంపికై మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో సెక్రటరీగా విధులు నిర్వహించారు. ఆ తర్వాత 2013లో సివిల్స్ ర్యాంకు సాధించి ఐఏఎస్ కు ఎంపికయ్యారు. ఆమెకు జిల్లాతో ఇప్పటికే పరిచయం ఉంది. 2008 సంవత్సరంలో కర్నూలు కలెక్టర్‌గా పనిచేసిన బలరామయ్య కుమార్తె సృజన కావడం గమనార్హం. అప్పట్లోనే జిల్లా పట్ల అవగాహన ఉంది. అంతేగాక కర్నూలు జిల్లాకు మొట్టమొదటి మహిళా కలెక్టర్ కూడా ఆమె కావడం గుర్తుంచుకోదగ్గ విషయం. ఇక జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డిని పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్గా నియమించారు. రామచంద్ర రెడ్డి కర్నూలు జిల్లాలో చాలా కాలంగా పనిచేశారు. కొంతకాలం జాయింట్ కలెక్టర్-2 గా పనిచేసే తర్వాత జాయింట్ కలెక్టర్‌గా చేశారు. ఆయనకు జిల్లాలో ఉన్న వనరులు, అభివృద్ధి, ప్రణాళిక అవసరాలు తదితర విషయాలపై మంచి అవగాహన ఉంది. జిల్లాకు నూతన జాయింట్ కలెక్టర్గా వికాస్ మర్మట్ ను నియమించారు. గ్రామ వార్డు సచివాలయ విభాగం అడిషనల్ డైరెక్టర్గా పనిచేస్తున్న వికాస్ మర్మట్ జిల్లాకు జేసీగా వస్తున్నారు. ఏది ఏమైనా జిల్లాలో సచివాలయాల పనితీరుపై ఆయన ప్రత్యేక ముద్ర వేసే అవకాశం ఉంది. ఇక మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ మున్సిపల్ కమిషనర్ గా సంవత్సరకాలం పైగా పనిచేశారు. అయితే ఆయన పదవీకాలంలో ఎలాంటి ప్రత్యేకతలు లేకుండా సాఫీగా తన విధులు తాను నిర్వర్తించారు. ఒకేసారి జిల్లాలో ముగ్గురు ఐఏఎస్ అధికారులు బదిలీ కావడంతో ఎక్కడికక్కడ పరిపాలన ఒకింత నిధానిస్తుందనటంలో సందేహం లేదు. అయితే రానున్న అధికారుల వేగాన్ని బట్టి పరిపాలనలో వేగం పుంజుకునే అవకాశం ఉంది. అయితే కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌కు కమిషనర్ను ఇంకా నియమించలేదు. ప్రస్తుతానికి డిప్యూటీ కమిషనర్ ఇన్చార్జిగా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి.



# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు..!

: చర్చిలలో ఉపవాస ప్రార్థనలు
: క్రైస్తవులతోపాటు సిలువ మోసిన ఎస్వీ మోహన్ రెడ్డి
: స్టాంటన్‌పురం చర్చి ప్రార్థనలో పాల్గొన్న టీజీ భరత్
: ప్రేమగిరి చర్చి ప్రార్థనలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తాదులు

**కర్నూలు, ఏప్రిల్ 7, ప్రభాత వార్త :** కర్నూలు జిల్లాలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా మొత్తం మీద క్రైస్తవ సోదరులు ఉపవాసాలతో క్రీస్తును ఆరాధించారు. చర్చిలలో క్రీస్తు పాపపరిహారార్థం బలి అయ్యారంటూ ప్రవచనాలు వినిపించారు. బైబిల్‌లో చెప్పిన ప్రకారం ఏసు క్రీస్తు ప్రభువు ఇచ్చిన సందేశాన్ని క్రైస్తవులు తప్పక పాటించి ఇతరులకు మార్గదర్శకంగా జీవించాలని పాస్టర్లు బోధించారు. ముఖ్యంగా ఇతరులను ప్రేమించడంలో క్రైస్తవులు ముందుండాలని వారు సూచించారు. 40 రోజుల ఉపవాసాల తర్వాత గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని జరుపుకుంటారని, ఈ పండుగను పూర్తి ఉపవాసాలతో భక్తి శ్రద్ధతో నిర్వహించుకుంటారని ఎలాంటి ఆర్భాటాలు ఆడంబరాలు లేకుండా దేవుని స్తుతించాలని చర్చి పాస్టర్లు వివరించారు.

కర్నూలు నగరంలో భక్తిశ్రద్ధలతో శుభశుక్రవార ప్రార్థనలు నిర్వహించారు. రాయలసీమలోనే అతిపెద్ద శిలవయాత్రను నగరంలోని చిల్డ్రన్ పార్కు వద్ద ఉన్న సెయింట్ థెరిసా చర్చి నుంచి నగర శివారుల్లోని ప్రేమగిరి వరకు కొనసాగించి అక్కడ క్రీస్తు శ్రమలను గుర్తుకు తెచ్చుకున్నారు. కర్నూలు మేత్రాసణ పాలనాధికారి మోన్సిగ్నోర్ ఫాదర్ అంతోనప్ప చౌరప్ప గారి ఆధ్వర్యంలో, ఫాదర్లు కాకర్ల అంతోనిరాజు, లూర్ధుమాత కథిడ్రల్ చర్చి ఫాదర్ సిద్దిపోగుల దేవదాసు నిర్వహణలో ఈ శిలువయాత్ర కొనసాగింది. సెయింట్ థెరిసాస్ కో కథిడ్రల్ నుంచి రాజ్ విహార్, సి.క్యాంప్ సెంటర్, నంద్యాల చెక్ పోస్ట్, వెంకాయపల్లి మీదుగా ప్రేమగిరి వరకు సాగిన ఈ శిలువయాత్రలో అశేష జనవాహిని పాల్గొన్నారు. ప్రేమగిరి కొండపై గల చర్చిలో ఫాదర్ అంతోనప్ప చౌరప్పగారు శుభశుక్రవారం సందేశమందించారు.

**క్రీస్తు సూక్తులు అనుసరనీయం - యస్వీ మోహన్ రెడ్డి**



కర్నూలు మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకుడు ఎస్వీ మోహన్ రెడ్డి నగరంలో చిల్డ్రన్స్ పార్క్ దగ్గర నుంచి ప్రారంభమైన ర్యాలీలో పాల్గొని సిలువను మోసి యేసు క్రీస్తు సూక్తులు సర్వ మానవాళికి అనుసరణీయమన్నారు. శాంతి, సమాధానము ఇతరులను ప్రేమించడం ఇలాంటి ఎన్నో విలువైన విషయాలను ఏసుక్రీస్తు బోధించాలని ఆయన బోధనలు క్రైస్తవులను ప్రత్యేకంగా చూపిస్తున్నాయని వివరించారు. క్రైస్తవ సోదరులకు సంబంధించి ప్రతి విషయంలోనూ తాను అండగా ఉండి సహాయం అందిస్తానని ఎస్వీ మోహన్ రెడ్డి వివరించారు.

**బెత్లెహేము తీసుకెళ్లేందుకు కృషి చేస్తా... టిజి భరత్**

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏసుక్రీస్తు పుట్టిన పవిత్ర ప్రదేశం అయినా బెత్లెహేము వెళ్లేందుకు ఆసక్తి కలిగిన పాస్టర్లను, పేద ప్రజలను అక్కడికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టీజీ భరత్ అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆయన నగరంలోని పలు చర్చిలను సందర్శించారు. చర్చిలలో ప్రార్థనలు చేశారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ ఏ మతమైనా ఎదుటి వారికి మంచి చేయాలనే చెబుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఏసుక్రీస్తు పుట్టిన బెత్లెహేము వెళ్లాలని ఆశగా ఉంటుందని.. అయితే అది అంత ఈజీ కాదు అన్నారు. అందుకే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే తాను చొరవ తీసుకొని బెత్లెహేము తీసుకులేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు.

# జగనన్నే.. మా భవిష్యత్తు..!

**- సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : మంత్రి గుమ్మనూరు జయరాం**

**ఆలూరు,ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు గెలుపే.. లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం పట్టణంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని మంత్రి గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. సచివాలయ కన్వీనర్లు,గృహసారథులతో పాటు ప్రతి ఇంటికి వెళ్లి సిఎం జగనన్న పాలనపై ప్రజాభిప్రాయాన్ని మంత్రి గుమ్మనూరు జయరాం తెలుసుకున్నారు. ప్రతి గడపకు తిరుగుతూ మన జగనన్న పాలనలో జరుగుతున్న మంచి గురించి అడిగి తెలుసుకుని గత ప్రభుత్వానికి మన జగనన్న సంక్షేమ పాలనపై వ్యత్యాసాన్ని ప్రజలకు తెలుపుతూ జగనన్న పాలనపై ప్రజాభిప్రాయాన్ని మంత్రి సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి,జడ్‌పిటిసి ఏరూరు శేఖర్,ఎంపిపి కమ్మరచేడు జట్టెప్పగారి రంగమ్మ,మండల కన్వీనర్ వీరేష్,కోకన్వీనర్ హనుమయ్య,మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్ నాయుడు,ఎంపిటిసి మోతి ఎల్లమ్మ, నాయకులు వరుణ్,పెట్రోల్‌బంకు కిషోర్, దీపక్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# అదాని అవినీతిపై విచారణ కమిటీ వేయాలి

**- మోది ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలి**

**కర్నూలు మున్సిపల్ ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** అదాని అవినీతిపై విచారణ కమిటీ వేయమంటే ఎందుకు మోధీ ప్రభుత్వం వెనక్కు తగ్గుతుందని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అదాని అవినీతి బయటపెట్టినందుకు ఆయనపై అక్రమ కేసు పెట్టి జైలుకు పంపేందుకు కుట్ర చేశారని విమర్శించారు. శుక్రవారం నగరంలోని సిఆర్ భవన్‌లో సిపిఐ జిల్లా సమితి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జైలు శిక్ష పడిన రాహుల్ గాంధీ హీరో అయ్యారని ఆయన వెనక్కు తగ్గకుండా విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు 22 ఏకమై ఢిల్లీలో నిరసన ర్యాలీ నిర్వహించాయన్నారు. మోధీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై కేసులు పెడుతూ అరెస్టులు చేస్తు వారికి అనుకూలంగా ఉన్నవారిని రక్షిస్తు ఉందన్నారు. అధాని అవినీతిపై విచారణ కమిటీని వేయమంటే వేయకుండా ఎందుకు జంకుతున్నారని విమర్శించారు. 2014 కన్నా ముందు ప్రపంచ కుబేరుల్లో 69వ స్థానంలో ఉన్న అధాని కేవలం 9 సంవత్సరాల్లో ప్రపంచ కుబేరుల్లో రెండవస్థానంలో నిలిచారన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామిలు ఏమైనా నేరవేర్చావా అని జగన్‌ను ప్రశ్నించారు. 25 మంది ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేకహోదా తెస్తానని కేంద్రం మెడలు వంచుతానన్నావు, ఏప్పుడైనా ప్రత్యేక హోదాపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారా అని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సహాయ కార్యదర్శి ఎస్ ఎన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.




# లారీ యజమానుల సమస్యల పై దృష్టిసారిస్తాం

**- ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి**

**బేతంచెర్ల,ఏప్రిల్7,ప్రభాతవార్త:** లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు దృష్టి సారిస్తామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం బేతంచెర్ల లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్థిక మంత్రికి అందజేశారు.దీని పై ఆయన స్పందిస్తూ సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్‌లో మాట్లాడడం జరిగింది.ప్రస్తుతం ఉన్న వాహానాలకు జీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని,మున్సిపాలిటీలో విధించే బండ్లమెట్ట రుసుము మినహాయించాలని అలాగే పట్టణం పెరుగుతున్నందు వల్ల వాహనాలను నిలుపుకునేందుకు ప్రత్యేకమైన స్థలాన్ని ప్రభుత్వం ద్వారా కేటాయించాలని వారు కోరారు.వీటన్నింటి పై దృష్టిసారించి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన మండలంలోని ప్రజల నుండి ఆర్థికశాఖ మంత్రి వినతులను స్వీకరించారు.త్రేత సిద్దాంత వారు ముద్రించిన తెలుగు క్యాలెండర్‌ను,త్రేత భగవద్గీత పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో త్రేత సిద్దాంత ప్రతినిధులు రామాంజనేయులు, కొండారెడ్డి, మద్దిలేటిలు ఉన్నారు.పట్టణంలోని ముస్లిం మైనార్టీ సీనియర్ వైసీపీ నాయకుడు ముర్తుజావలి ఇటీవల అనారోగ్యానికి గురై కోలుకున్నడన్న విషయాన్ని తెలుసుకున్న మంత్రి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితుల పై ఆరా తీశారు.సాయంకాలం గోరుమానుకొండ గ్రామ సమీపంలోని జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు.ఆయా అధికారులను పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు.జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మరియు కళాశాల, ఐటీఐ,ఎస్ఎంఎస్ఈ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు.అనంతరం నూతనంగా మంజూరైన పాలిటెక్నిక్ కాలేజి నిర్మాణం కోసం అధికారులతో కలిసి పరిశీలించారు.అలాగే పట్టణంలోని కొత్తబస్టాండ్ విస్తీర్ణ పనులను మంత్రి పరిశీలించారు. ఆయన వెంట నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,ఆర్అండ్‌బీ ఎస్ఈ,డీఈ,ఏఈ, తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, బాబుల్‌రెడ్డి, చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.








# ప్రభుత్వాసుపత్రికి సెలవేమిటి సార్..!

: గుడ్‌ఫ్రైడ్‌కి డ్యూటికి రాని ఆసుపత్రి సిబ్బంది
: ఒక డాక్టరు సెలవు..మరోక డాక్టరుకు గుడ్‌ఫ్రైడే
: ఖాళీగా ఉన్న వైద్యులు కుర్చీలు
: పేదలకు అందని సర్కార్ వైద్యసేవలు
: బూడిదలో పోసిన పన్నీరులా కోట్లాది రూపాయలు

**ప్యాపిలి, ఏప్రిల్7(ప్రభాతవార్త)** ప్రజారోగ్యం కోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్నప్పటికి ఆచరణలో మాత్రం పేదలకు సర్కార్ వైద్యసేవలు అందని ద్రాక్షలా ఊరిస్తున్నాయి. అనారోగ్యంతో అత్యవసర వైద్యసేవల కోసం ప్రభుత్వాసుపత్రికి వచ్చిన వారికి వైద్యుల కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. లక్ష లాది రూపాయల వేతనాలను తీసుకునే ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి మందులు లేని నిర్లక్ష్యపు జబ్బు అంటుకుంది. ప్రాణాపాయ స్థితిలో ప్రభుత్వాసుపత్రికి వస్తే మాత్రం ప్రాణా లపై ఆశలు వదులుకోవాల్సిందే అన్న దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. పేరుకు 24 గంటల ఆసుపత్రి అయినప్పటికి పట్టపగలు కూడ వైద్యులు, సిబ్బంది అందుబాటు ఉండటం లేదంటే పరిస్థితులు ఎంత అద్వాన్నంగా ఉన్నాయో అర్ధం చేసుకోవచ్చు. మండల కేంద్రమైన ప్యాపిలిలోని ప్రభుత్వా సుపత్రికి సెలవులేమిటి సార్ అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రిలో పని చేస్తున్న ఒక డాక్టరు సెలవులో ఉండగా మరోక డాక్టరు ఇదే సందు అన్న చందంగా గుడ్‌ఫ్రైడేను సెలవుగా తీసుకుని విధులకు డుమ్మా కోట్టారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు డాక్టరు విధులకు రాకపోవడాని న్ని సిబ్బంది కూడ ఆదర్శంగా తీసుకుని వారు కూడ డ్యూటిలకు రాలేదు. దీనితో ఆసుపత్రిలో స్టాప్‌నర్సు, కాంపౌండర్ తప్ప మిగిలిన సిబ్బంది రాకపోవడంతో చికిత్స కోసం వచ్చిన ప్రజలు ఎవ్వరు లేక పోవడంతో నిరాశతో వెనుదిరిగి వెళ్లిపోయారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వైద్యసేవలు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి భావించి ప్రభుత్వాసుపత్రుల ఆధునీకరణ, వైద్యసిబ్బంది నియమకాలు చేస్తుంటే ఆసుపత్రిలో పని చేసే సిబ్బంది మాత్రం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వైద్యసిబ్బంది నిర్లక్ష్యం రోగుల పాలిట శాపంగా మారింది. శనివారం, ఆదివారం కూడ వైద్యులు ఆసుపత్రికి రారేమో అన్న సందేహలతో ప్రజలు ఆర్ఎంపిల వద్దకు పరుగులు పెడుతున్నారు. పట్టపగలే వైద్యులు లేక పోతే రాత్రి సమయాలలో ఏ నమ్మకంతో ఆసుపత్రికి రావాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వాసుపత్రిలో నెలకోన్న ఆలసత్వాలను నివారించక పోతే వైద్యశాఖ ఖర్చు చేస్తున్న కోట్లాది రూపాయలు వృధాగా మారిపోతాయని చెప్పవచ్చు. రోగాలకు సెలవులు ఉండవని, డాక్టర్లు మాత్రం ఎప్పుడు అనుకుంటే అప్పుడు సెలవులు ఉంటాయని చమత్కరిస్తున్నారు. ఇప్పటికైన ప్రజల ప్రాణాలను రక్షించాల్సిన వైద్యుల నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

# జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగనన్న : పత్తికొండ ఎమ్మెల్యే

**- రామళ్లకోటలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీదేవి...**

**వెల్దుర్తి, ఏప్రిల్7, ప్రభాతవార్త**

జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ అన్న అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండలంలోని రామళ్లకోట గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే శ్రీదేవి జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే కార్యక్రమాన్ని గృహసారథులతో కలిసి ప్రారంభించారు. సచివాలయం కన్వీనర్లు, గృహసారథులతో కలిసి ఆమె గ్రామంలోని ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమపథకాలపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఈ సందర్భంగా లబ్ధిపొందిన అంజనమ్మ, ఫాతిమా, రామాంజనేయులు, ఫాతిమాబీ, రాజేష్, ఖాజాహుస్సేన్, లక్ష్మీదేవి, షేక్‌బాష, జరినాబి ఇళ్లకు వెళ్లి వారి అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్, మొబైల్‌స్టిక్కర్‌నీ వారి ఫోన్‌కు ఎమ్మెల్యే స్వయంగా అతికించారు. వారి మొబైల్‌తో 8296082960 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇప్పించారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వానికి గల తేడాను ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీలతో సంక్షేమపథకాలకు అడ్డంకులు వేసేవారని, నేడు నేరుగా లబ్దిదారులకు పార్టీలకతీతంగా అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, సచివాలయం, గృహసారథుల మండల కన్వీనర్, మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి, జడ్పీటిసి సుంకన్న, వైకాపా నాయకులు మాధవస్వామి, రాథాక్రిష్ణారెడ్డి, అల్లుగుండ శ్రీరాంరెడ్డి, బోయినపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనంత అభివృద్ధి కార్యక్రమాలను ఏపిలో సిఎం జగనన్న చేస్తున్నారని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ప్రజలకు అందించిన సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను ఈ కార్యక్రమంతో తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్తామన్నారు. బటన్ నొక్కగానే రైతులు, అక్కచెల్లెమ్మల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యేలా కొత్తఒరవడికి జగనన్న శ్రీకారం చుట్టారన్నారు. ఈ రాష్ట్రానికి



చంద్రబాబు ఏమి చేశాడు. మేము చేసింది చెప్పడానికి ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు. ప్రజలకు ఏం చేశామో చెప్పుకోలేని పరిసితుల్లో ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, సచివాలయం, గృహసారథుల మండల కన్వీనర్, మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి, జడ్పీటిసి సుంకన్న, వైకాపా నాయకులు మాధవస్వామి, రాథాక్రిష్ణారెడ్డి, అల్లుగుండు శ్రీరాంరెడ్డి, బోయినపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## తవ్వుకో..దోచుకో..!

**- అధిక టన్నులతో రవాణా..!** (తరువాయి)

పేరుమోసిన ఇసుక వ్యాపారులు ఒక్క నెలలో ఖర్చులు, మామూళ్లు పోనూ దాదాపు లక్షలు వెనుకేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎమ్మిగనూరు నియోజక వర్గంలో 18 టన్నులు టిప్పర్ ధర ఇసుక రూ.17 వేల నుంచి దాదాపు రూ.20 వేలకు అవసరాన్ని బట్టి అసరా చేసుకొని ధర నిర్ణయిస్తున్నట్లు సమాచారం. అక్రమార్గంలో ఇసుకను తవ్వి చట్టపరంగా అనుమతుల పేరిట తప్పుడు వేయిటెజీ, తప్పుడు ధృవీకరణ అనుమతుల ద్వారా దర్జాగా అధిక టన్నులతో రవాణా చేస్తున్నట్లు సమాచారం. ఇసుక మాఫియా ఆగడాలను అడ్డుకోవడంలో అధికారులు అంతంత మాత్రంగానే స్పందించడం పట్లపలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**- నిబంధనలకు తూట్లు..!** : ప్రభుత్వ అనుమతుల పేరిట కొందరు అక్రమార్కులు నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పేర్లతో అనుమతులు పొంది ఇసుకను పక్కదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం టన్నుకు చలాన రూ. 1000లు చెల్లించి ఇసుక రవాణ చేయాల్సి ఉంది. అయితే కొంతమంది అక్రమార్కులు మాత్రం ప్రభుత్వానికి ఏలాంటి చలాన చెల్లించకుండా నదితీర ప్రాంతాల్లో నేతల అండదండలతో ఇసుకను తవ్వేసి అక్రమంగా ఇసుక రవాణ చేసి లక్షలు సొమ్ము చేసుకుంటే..మరి కొందరు టిప్పర్‌ల ద్వారా 30 టన్నులకు చలాన చెల్లించి 50 టన్నులు పరిమితికి మించి ఇసుకను రవాణ చేసి సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. ఇలా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండీ కొడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిచి అక్రమ ఇసుక రవాణకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కొరుతున్నారు.

## ఏపీయుడబ్ల్యూజే నంద్యాల జిల్లా మహాసభలకు ఎమ్మెల్యేకి ఆహ్వానం

**బనగానపల్లె, ఏప్రిల్7, ప్రభాతవార్త:** ఈనెల 12వ తేదిన జరిగే ఏపీయుడబ్ల్యూజే నంద్యాల జిల్లా యూనియన్ మహాసభలకు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని విశిష్ఠ అతిథిగా రావాలని నంద్యాల యూనియన్ నాయకుడు శు క్రవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో కలిసి ఆయనకు ఆహ్వానపత్రికను అందజేశారు. ఏపీయుడబ్ల్యూజే నంద్యాల జిల్లా యూనియన్ నాయకులు శ్యామ్‌సుందర్‌లాల్, మధుబాబు,



చలంబాబు, ఉస్మాన్ బాషా, సూర్య రిపోర్టర్ బాషాలు మాట్లాడుతూ ఈనెల 12వ తేది గురువారం నంద్యాలలోని ఆర్‌కే ఫంక్షన్‌హాల్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు నంద్యాల జిల్లాలోని జర్నలిస్ట్ మిత్రులు గురువారం ఉదయం 9 గంటలకు నంద్యాల ఆర్‌కే ఫంక్షన్‌హాల్ నందు హాజరుకావాలని వారు కోరారు. అదే విధంగా ఈ సమావేశానికి ప్రతిఒక్క జర్నలిస్ట్ సోదరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బనగానపల్లె నియోజక వర్గ యూనియన్ నాయకులు వార్త బనగానపల్లె నియోజకవర్గ ఆర్‌సీ ఇన్‌చార్జ్ ఎస్.రామదాసురెడ్డి, 99టీవీ మదార్, సాక్షి టీవీ జాకీర్ హుస్సేన్, ఫ్రిలన్స్ రాజశేఖర్, సీవీఆర్ నారాయణ, విశాలాంధ్ర హరికృష్ణారెడ్డి, వార్త రూరల్ జి.వి.సుబ్బయ్య, స మ్మరణ కిరణ్ కుమార్, హెచ్‌ఎం టీవీ రమణ, ప్రైమ్ 9టీవీ గుత్తి మహబూబ్ బాషా, నేను సైతం మధు, పల్లెవెలుగు మహబూబ్ బాషా, స్వాతికిరణం సాగర్, స్వతంత్ర చానల్ షాషావలి, అంకురం నాగేంద్రప్రసాద్, యుట్యూబ్ చానల్ మదన్‌మోహన్, డీజే చానల్ జానకీరామ్, విజన్ అమరావతి సుబ్బలక్ష్మయ్య, పరమేశ్వరరెడ్డి, విశ్వనాథరెడ్డి, సూర్య రాజేష్, వెంకటేశ్వరరెడ్డి, సయ్యద్ పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

**అవుకు, ఏప్రిల్7, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలో ఆర్‌సీఎం చర్చి వారి ఆధ్వర్యంలో శు క్రవారం ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలను నిర్వహించారు. గుడ్‌ఫ్రైడే వేడుకల సందర్భంగా ఆర్‌సీఎం చర్చి ఫాదర్ విశ్వాసులతో కలిసి శిలువను మోస్తూ అవుకు వీధుల వెంట తిరుగుతూ క్రీస్తు శ్రమల గురించి తెలియజేస్తూ ప్రజలకు శిలువ మార్గం సూచించారు. క్రీస్తు శిలువ మరణం మానవళికి రక్షణ సోపానమని తెలియజేశారు. మంచివాడి కోసం ఒక మంచివాడు చనిపోవచ్చుకాని పాపులైన మానవళి కోసం ఒక పుణ్యాత్ముడు, ఎలాంటి పాపం చేయనివారు, పాపం తెలియనివాడు మరణించారని తెలియజేశారు. క్రీస్తు పాపుల కోసం నిస్వార్థమైన ప్రేమతో ప్రేమించి పాపుల కోసం శిలువ పై మరణించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీఎం చర్చి ఫాదర్ కరుణాకర్, విశ్వాసులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం

**నందవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ప్రపంచ ఆరోగ్య సంస్థ నేతృత్వంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7వ తేదిన ప్రపంచ ఆరోగ్య దినోత స్వాన్ని నిర్వహిసా్తరని నందవరం ప్రాథమిక వైద్యురాలు డా.సౌజన్యలత అన్నారు. ఈసందర బ్ంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 7 1948లో డబ్ల్యుహెచ్ఓ స్థాపించబడి 75వ వార్షికోత స్వాన్ని పురష్కరించుకొని ఈవేడుకను నిర్వహించడానికి ఏడాది పొడవునా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఒక నిర్దిష్ట థీమ్ ఎంచుకోబడిందన్నారు. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా మళ్లి కోవిడ్ కేసులు నమోదు అవుతున్నాయని కాబ్బట్టి ప్రతి ఒక్కరు కూడ ప్రభుత్వ వైద్యులు సూచించిన నియమాలను తప్పకుండా పాటించాలన్నారు. గతంలో వచ్చిన ఈ మహామ్మారీ వల్ల అనేక మంది చనిపోయాయి కుటుంబాలకు కుటుంబాలు దెబ్బతిన్నాయన్నారు. ఆరోగ్యదినోత్స వం సందర్భంగాప్రతిఒక్కరు ఆరోగ్యం అనే నినాదానికి కట్టుబడి పనిచేయాలన్నారు. ప్రపంచం ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతవైపు మండలంలోని గ్రామాలు, సామూహిక ప్రజలు దృష్టిని ఆకర్శించడానికి నేడు, రేపటి ఆరోగ్యసవాళ్ళను పరిష్కరించడానికి వారిని ప్రేరేపించడానికి కూడ ఇది ఒక మంచి అవకాశం అని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రొత్సహించడం, ఆరోగ్య వనరులు అందరికి చేరేలా చేయడం ద్వారా ఆయుష్షును పెంచడం, యుక్త వయసుకు సంబంధించిన ఆరోగ్య సమస్యలను నివారించడానికి సహాయపడుతుందన్నారు.

## పాపుల కొరకు సిలువలో క్రీస్తు బలియాగం

**నంద్యాల క్రైం ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** మానవులు చేసిన పాపాలకు క్రీస్తు సిలువలో బలియాగమయ్యారని రెవ.విజయభాస్కర్ అన్నారు. గుడ్ ఫ్రైడే దినం పురష్కరించుకొని పట్టణంలోని తెలుగు బాపిస్టు రక్షణాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా క్రీస్తు మరణం గురించి అద్భుతమైన పాటలను పాడారు. అనంతరం ప్రతి క్రైస్తవుడు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ఏడు మంది ధ్యానించారు. బైబిల్ పరంగా మిట్టమధ్యాహ్నం ఎర్రటి ఎండలో ఏసుక్రీస్తు సిలువలో వ్రేలాడుతున్నప్పుడు ఆయన తగిలిన గాయాలు, ముళ్ళకీరటం గుచ్చుకోవడంతో తలపై గాయాలు రక్తం ప్రవహిస్తుంది. ఈగుడ్‌ఫ్రైడేలో దాదాపు 1000 క్రైస్తవ సోదరులు, సోదరిమణులు పాల్గొన్నారు. ఈకార్యక్రమం అడక్‌హక్ కమిటీ చైర్మన్ కోలా ప్రసాద్, ఏనబరి రాజు అద్వర్యంలో చర్చిలో ఘనంగా ఏర్పాట్లను చేశారు.

## ఆటవీ ఉద్యోగుల ఆరోగ్యం ముఖ్యం

**నంద్యాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** నిరంతరం ఉద్యోగ బాద్యతలు నిర్వహిస్తు వారు వారి ఆరోగ్యం రీత్యా కూడ చాల ముఖ్యమని ప్రపంచ ఆరోగ్యదినోత్స వం సందర బ్ంగా నంద్యాల్లో అటవీశాఖ ఉద్యోగులకు ఉచిత వైద్యశిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.రవికృష్ణ, జిల్లా అధ్యక్షులు జఫ్రుల్లా, జిల్లా అటవీశాఖాధికారి వినిత్‌కుమార్‌ల అధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. అటవీశాఖ ఉద్యోగులకు మల్టీస్పెషాలిటి వైద్యశిబిరంలో వారు మాట్లాడారు. జబ్బులు వచ్చిన తరువాత చికిత్స తీసుకోవడం కన్నా ప్రతి అరు నెలలకోకసారి మెడికల్ చెకప్ చేయించుకోవడం అవసరమన్నారు. వీటి ద్వారా కొన్ని రోగాలు సరైన సమయంలో గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా ఐఎంఏ అధ్వర్యంలో అనేక ప్రాంతాల్లో వైద్య అవగాహన సదస్సు లు శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ఈఅవకాశాన్ని అన్ని శాఖల అధికారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లయన్స్ జిల్లా చైర్మన్ శ్రీకాంత్ మందుల పంపిణి పర్యవేక్షణ చేశారు. ఉచితంగా షుగర్ పరీక్ష, ఇసిజి, గుండె 2 డి ఏకో సా ్కని ంగ్ పరీక్షలు చేశారు. శిబిరంలో డాక్టర్లు చంద్రశేఖర్, ఫనిల్, మధుసూదన్‌రావు, సహదేవుడు, అనిల్‌కుమార్, మురళీకృష్ణ, వివేకానంద, విజయభాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్, నీలా ప్రసాద్, భారతీతో పాటు అటవీశాఖ అధికారులు శివన్న, త్రీనాథ్‌రెడ్డి, జబ్ నాగేంద్రనాయక్, జాకీర్ ఉశేన్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఓట్లు కావాలి - అంబేద్కర్‌ను పట్టించుకోరు

**అంబేద్కర్ విగ్రహానికి ముసుగు తొలగించండి : కాంగ్రెస్ నాయకులు**

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద వున్న అంబేద్కర్ వి గ్రహానికి ముసుగు తొలగించరు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం చాల దారుణమని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఉకొట్టు శ్రీనివాసులు, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.చింతల మోహన్‌రావు, నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈనెల 14వ తేది బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ముసుగు తొలగించి పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీ వెళ్లె చౌరస్తా, టెక్కె చౌరస్తా ప్రధాన కూడలిలో నిరి ్మంచాలని డిమాండ్ చేశారు. ఈవిషయంపై నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి, జిల్లా కలెక్టరు, మున్సిపల్ కమిషనరుచర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పట్టణంలో చాలమంది నాయకులు విగ్రహాలు నాలగైదు ఉన్నాయని అంబేద్కర్ విగ్రహాన్ని ఆ సర్కిల్‌లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల ఓట్లు కావాలి, అంబేద ్కర్‌ను పట్టి ంచుకోకపోవడం చాల దారుణమని వారు పేర్కొన్నారు. వెంటనే విగ్రహాన్ని సెంటర్‌ను తరలించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామనివ వారు హెచ్చరించారు. సమావేశంలో చింతలయ్య, మైనార్టీ నాయకులు చాబోలు సలాం, బ్రహ్మారెడ్డి, సత్యరాజ్, రత్నమయ్య, శేఖర్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లంకాదహన కార్యక్రమం

**హొళగుంద, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో వెలసిన శ్రీ పోతులింగేశ్వర స్వామి రథోత్స వ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లంకాదహనం అశేష జనవాహిని మధ్య కన్నులపండుగలా జరిగింది. ఈ లంకాదహన కార్యక్రమంలో చిన్నారులు కోలంట్లతో నృత్యాలు చేశారు. అలాగే గజ్జహళ్లి గ్రామానికి చెందిన దాసరి సుబ్బు, కరెప్పలు 125కేజీల గుండును ఎత్తుకుని ఔరా అనిపించుకున్నారు. లంకాదహన కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. లయబద్ధంగా, సంప్రదాయంగా అడుగడుగునా భక్తులు స్వామి వారికి నీరాజనం పలికారు. ప్రత్యేక వేషాధారణలు వేసి సంబరాలు జరుపుకున్నారు. భక్తుల సందడితో పరిసర ప్రాంతం పండుగ వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ అబ్దుల్ జహీర్ ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## లోకపాపములు మోసుకుపోయిన దేవుని గొర్రె పిల్ల

**హొళగుంద, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో గుడ్‌ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పెనుయులు ప్రార్థన మందిరం బేరయ్య క్రిస్టియన్ అసెంబ్లీ న్యూలైఫ్ చర్చి హోసన్న ప్రార్థన మందిరంలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా భక్తులు ప్రార్థనలు ఆచరించారు. ఈ సందర్భంగా పెనుయులు ప్రార్థన మందిరంలో దైవ సేవకులు సోలోమోన్ దైవ సందేశాన్ని అందించారు. యేసుక్రీస్తు సిలువ మరణం లోక పాపముల విముక్తి కోసమేనని దైవసేవకులు భక్తులకు తెలియజేశారు. దైవమార్గాన్ని మరిచిన ప్రజలు మంచి, చెడుల విచక్షణను మరచి జరిగిస్తున్న చెడు క్రియలతో లోకం పాపంతో నిండిపోయిందన్నారు. ఈ పాపం నుండి తన ప్రజలకు విముక్తికలుగచేసేందుకు తన కుమారుడిని ఆ దేవుడు లోకరక్షకుడిగా పంపించాడని పేర్కొన్నారు. మనల్ని ఒక మాట అంటేనే క్షమించలేమని అటువంటిది ఆయనలో ఏ లోపం కానీ..పాపం కానీ లేదని..రాజు ప్రకటించినప్పటికీ సిలువ మనుపై వేలాడుతూ తనను సిలువ వేయమని కోరిన వారిని..సిలువ వేసిన వారికి..కొరడాలతో కొట్టినవారికి..ముళ్లకిరీటం పెట్టిన వారికి..కాళ్లు, చేతులకు మేకులు కొట్టిన వారిని క్షమించగలిగిన దయార్థ హృదయులు యేసుప్రభు అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏడు మాటల ధ్యానం.. క్రైస్తవులకు జీవనయానం..

**కోసిగి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మానవాళి పాపాల కోసం సిలువపై యేసుక్రీస్తు శ్రమలు పొందుతూ ఆకాశానికి, భూమికి మధ్యలో వ్రేలాడుతూ పలికిన ఏడు మాటల ధ్యానమే.. ప్రతి క్రైస్తవుడికి జీవన యానంగా మారిందని, క్రైస్తవుల ఫాదర్‌లు, పాస్టర్‌లు అన్నారు. శుక్రవారం క్రైస్తవులకు అత్యంత ముఖ్య పండుగైన గుడ్‌ఫ్రైడేను భక్తి శ్రద్ధలతో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోసిగిలోని ఆర్‌సియం, క్రీస్తుసంఘం, సియస్ఐ, యేసుక్రీస్తు కృపాప్రార్థన మందిరాలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు జరిపి, ఏడు మాటలను ద్యానించారు. ఈ సందర్భంగా క్రైస్తవుల పాస్టర్లు ప్రసంగిస్తూ లోక పాపాలను మోసికొను పోవు దేవుని గొర్రెపిల్లగా ఆ దేవదేవుడు ఈ లోకానికి వచ్చాడని, అందరి కోసం ఆ యేసుక్రీస్తు సిలువపై మరణించాడంతో మానవాళికి పాపా ప్రక్షాళన జరిగిందన్నారు. అనంతరం ఏడు మాటలను ప్రత్యేకంగా నిర్ణయించిన ఏడుగురు భక్తి శ్రద్ధలతో ధ్యానించారు. చివరిగా 40 రోజులు ఉపవాస దీక్షలు చేసిన వారికి మజ్జిగను అందించారు.

## నాడు నేడు పనులు జరగడం లేదు

**ప్యాపిలి ఏప్రిల్7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిళ్ళపల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నాడు నేడు పనులు జరగడం లేదని గ్రామ ప్రజలు తెలిపారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తున్న శ్రీనివాసులు సర్వీసు బదిలీలలో భాగంగా ప్యాపిలి బాలుర ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్ళారని పేర్కొన్నారు. అయితే పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనుల బాధ్యతలను ప్రస్తుత హెచ్‌ఎంకు అప్పగించని శ్రీనివాసులుపై ఎంఈవోకు పిర్యాదు చేశామని వివరించారు. నాడు నేడు పనులను ప్రస్తుత హెచ్‌ఎం అప్పగించాలని ఎంఈవో ఆదేశాలు జారీ చేసినప్పటికి శ్రీనివాసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇంతవరకు బాధ్యతలు అప్పగించక పోవడం వల్ల పాఠశాలలో నాడు నేడు పనులు నిలిచిపోయాయని తెలిపారు. అంతే కాకుండ పనులకు సంబంధించి రికార్డులు కూడ శ్రీనివాసులు తీసుకుని వెళ్ళినట్లు పిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎంఈవో మాట్లాడుతూ ప్రస్తుత హెచ్‌ఎంకు చార్జీ ఇవ్వాలని చెప్పినా శ్రీనివాసులు నిర్లక్ష్యం చేస్తున్నారని, అతనిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బాధితులను పరామర్శించిన యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి

**మంత్రాలయం, ఏప్రిల్ 7. ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో గతనెల 30వ తారీఖున జరిగిన అన్నదమ్ముల పొలం తగాదా విషయంలో దాడులు చేసుకున్న సంఘటనలో గాయపడిన ఈడిగ చిన్న ఈరప్ప, నరసింహులు కర్నూలు ఆసుపత్రిలో చికిత స్ పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి శుక్రవారం బాధితులను పరామర్శించారు. తక్షణ సహాయం కింద బాధితులకు రూ.15,000 నగదును అందజేశారు. బాధితులు కోలుకునేంతవరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వీరివెంట వైసిపి మండల ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, నాయకులు రాము, హనుమంతప్ప, ఉరుకుంద, నరసింహులు, మల్లికార్జున తదితరులు ఉన్నారు.

## బాలకార్మిక పాఠశాల నిధుల స్వాహాపై విచారణ

**- ప్రభాతవార్తకు స్పందన**

**నంద్యాల విద్య, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** కర్నూలు ఉమ్మడి జిల్లాలో బడిబయట పిల్లల కోసం బాలకార్మిక పునరావాస కేంద్రాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధ్వర యంలో ఏర్పాటు చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 4 బాలకార్మిక పాఠశాలలు పనిచేస్తున్నట్లు రికార్డుల్లో ఉన్నాయి అన్న వార్త ప్రభాతవార్తలో ప్రచురితమైంది ఈవార్తపై అధికారులు విచారణ చేశారు. నంద్యాలలో ఉన్న రెండు బాలకార్మిక పాఠశాలలు పనిచేస్తున్నట్లు రికార్డులున్నాయి. అయితే సుద్దుల పేటలోని బాలకార్మిక పాఠశాల 2021 ఏప్రిల్ వరకే నడిపినట్లు అంతవరకే ఆ పాఠశాలకు సంబంధించి ఒక నెలకు రావాల్సిన రూపాయలు రూ.26,975లు మాత్రమే విడుదల చేస్తు జిల్లా కలెక్టరు ఉత్తర్వులు ఆర్‌సినం.సి1/305/2021-22 మేరకు ఉత్తర్వులు జారీచేశారు. గతంలో నిధులు విడుదల కావాల్సి ఉన్నప్పటికి మార్చినెలలో ఒకనెలకు సంబంధించి నిధులు విడుదల చేశారు. ఏప్రిల్ అనంతరం ఆ పాఠశాలను మూసివేసినట్లు నిర్వాహకులు, అధికారులు తెలిపారు.

## జగనన్నే మా భవిష్యత్తు..

**హొళగుంద, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆద్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి గత ప్రభుత్వంలో ఏం జరిగింది..వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటి వారి అనుమతితో డోర్ స్టిక్కర్, మొబైల్ స్టిక్కర్లు అతికిస్తూ 8296082960కు మిస్డ్‌కాల్ ఇప్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కురువ చాముండేశ్వరి, యువ నాయకుడు ఎస్‌కె గిరిలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదల ప్రజలకు సంక్షేమ పథకాలు సరిగా అందేవి కాదని జగనన్న ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం ఈ నెల 7నుండి 45రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా గృహసారథులు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, మండల కన్వినర్లు, సర్పంచ్‌లు, జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి వైసిపి యువ నాయకులు దర్గప్ప, గృహసారథులు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగిన కార్మిక ర్యాలీలో పాల్గొన్న కౌతాళం నాయకులు

**కౌతాళం, ఏప్రిల్07, ప్రభాతవార్త ;** ఢిల్లీలో రైతులు, కార్మికులు, ఉద్యోగస్తులు అణగారిన సమస్యలపై ప్రధాని మోదీ విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీ మొత్తం ఎర్రబారిందని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య పేర్కొన్నారు. కౌతాళం మండలంలో నెలకొన్న సమస్యలను ఢిల్లీ అగ్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కౌతాళంలో రైతులు ఈ యేడాది పూర్తిగా అధిక వర్షాల వల్ల, కల్తీ విత్తనాల వల్ల పూర్తిగా నష్టపోయారన్నారు. ఉపాధి పనులు లేక చేసిన పనులకు డబ్బులు రాక ఈ ప్రాంత రైతులు, కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు. వలసల నివారణకు మండలం అభివృద్ధి కోసం మండలంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నది మీద వరద కాలువ నిర్మించాలని నాయకుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఢిల్లీ ర్యాలీలో మండలం నుంచి రైతుసంఘం నాయకులు ఎం.ఈరన్న, రామాంజనేయులు, హనుమంతు, శంకరయ్య, వెంకటేశులు, మహిళా నాయకురాలు నందిని, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రచ్చుమర్రిలో ఉచిత వైద్య శిబిరం

**రచ్చుమర్రి(మంత్రాలయం), ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్ చ్మర్రి గ్రామంలో కర్నూలు అమీలియో ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో శుక్రవారంఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఈ వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఆసుపత్రి వైద్యులు ఈరన్న ఆధ్వర్యంలో సుమారు 50 మందికి కంటి వైద్య పరీక్షలు చేశారు. కంటి ఆపరేషన్‌లు అవసరమైన వారికి త్వరలోనే ప్రత్యేక బసు స్ ఏర్పాటు చేసి ఆపరేషన్‌లు చేసే ందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల సుజాత, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

**బేతంచెర్ల, ఏప్రిల్7, ప్రభాతవార్త:** పట్టణంలోని సంజీవనగర్‌కు చెందిన కురువ మల్లికార్జున భార్య మహాలక్ష్మి అదృశ్యమైందని అత్త సుంకులమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఏఎస్ఐ లింగమయ్య శుక్రవారం తెలిపారు. వివరాల మేరకు మార్చి నెల 7వ తేదిన ఇంటి నుండి మహాలక్ష్మి తన ఇద్దరు కుమారులతో వెళ్లిపోయిందని ఇప్పటి వరకు తిరిగిరాలేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఏఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పాములపాడు, ఏప్రిల్7, ప్రభాతవార్త :** ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్ ఆదేశాల మేరకు చేపడుతున్న జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రవడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ రామసుబ్బయ్య, కో-ఆప్టెడ్ మెంబరు ముర్తుజావలి, మండల వైకాపా నాయకులు వెంకటరమణారెడ్డి, చైదయ్య, బంగారం, రాములమ్మ కోరారు. శుక్రవారం పాములపాడులో జరిగిన కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారధులకు కిట్లు, కరపత్రాలను అందచేశారు. వైకాపా నాయకులు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అందించిన పథకాల గురించి క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని సూచించారు. గతంలో టిడిపి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రస్తుతం వైయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల విరాలను ప్రజలకు తెలియచేయాలని సచివాలయ కన్వీనర్లు, గృహసారధులకు సూచించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పీరయ్య, ముడియాల సుబ్బారెడ్డి, షేక్‌షావలి, రామస్వామి, గంటా రమేష్, ఇస్కాల మౌలాలి, మోహన్‌రెడ్డి, శివలింగం, ఓబుల్‌రెడ్డి, నరసింహులు, దర్గయ్య, మధు, శ్రీనివాసచారి, తిరుపతయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ప్రక్రియ నిలుపుదల చేయాలి

**- జెఏసి జిల్లా నాయకులు పుల్లయ్య**

**ఆలూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ, మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నటువంటి కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్స్, రెషినలైజేషన్ ప్రక్రియలో భాగంగా జిల్లా నుండి ఇతర జిల్లాలకు బదిలీ ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని జెఏసి సభ్యులు, చైర్మన్ డి లక్ష్మన్న, నాయకులు పుల్లయ్యలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంను వారు కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మంత్రి జయరాంతో మాట్లాడుతూ తమకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని మంత్రికి వివరించారు. తక్కువ వేతనాలతో రూ.15074తో ఇతర జిల్లాలకు వెళ్లి ఉద్యోగం చేసి తమ కుటుంబాలను ఎలా పోషించాలని ప్రశ్నించారు. ఈ ప్రక్రియను ఇంతటితో నిలుపుదల చేయాలని మంత్రికి తమ గోడును విన్నవించుకున్నారు. స్పందించిన మంత్రి గుమ్మనూరు జయరాం వెంటనే పంచాయతీరాజ్ శాఖ మంత్రికి ఫోన్ చేసి విషయం తెలిపి వారికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు పెద్దింటి వీరేష్, శర్మాస్ వలి, కేథార్‌నాథ్, మారుతి, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి గుమ్మనూరు జయరాం, ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామిలను శాలువా, పూలమాలతో సన్మానించారు.

## నేడు వైఎస్సార్ జగనన్న జాబ్ మేళా

**కోడుమూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరులో స్నేహ కళ్యాణ మండపంలో శనివారం సమన్వయకర్త, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి సారథ్యంలో, రాష్ట్ర వైకాపా కమిటి సభ్యులు సంధ్య వి క్రమ్‌కుమార్ ఆధ్వర్యంలో జగనన్న భారీ జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 7వ తరగతి నుంచి పిజి వరకు చదువుకొని ఉగ్యోగ అవకాశాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రూపకల్పన చేయడం అభినందనీయమని స్థానికులు అభినందిస్తున్నారు. ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 వరకు మేగా జాబ్ మేళాను నిర్వహించేందుకు సర్వం చేశారు. ఈ అవకాశాలను నియోజవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాల్లోని నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని వైకాపా నాయకులు విక్రమ్‌కుమార్ తెలిపారు. మీ భవిష్యత్‌కు మా భాద్యత మా భరోసా అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ జాబ్ మేళాతో వారి జీవితాలను మెరుగుపర్చుకోవాలని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు.

## సర్వ మానవాళి పాప పరిహారార్థమై క్రీస్తు శిలువలో బలి

**- ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు - రెవరెండ్ ఫాదర్ కోల విజయరాజు**

**ఆదోనిలీగల్, ఏప్రిల్07, ప్రభాతవార్త ;** సర్వమానవాళి పాప పరిహారార్థమై క్రీస్తు ప్రభు శిలువలో మృతిచెందాడని పట్టణంలోని మండిగిరి బాలయేసు దేవాలయ విచారణ గురువు కోల విజయరాజు అన్నారు. శుక్రవారం కతోలిక చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా



నిర్వహించారు. పాఠశాల మైదానం నుంచి చర్చి వరకు ప్రజలు శిలువను భుజాన మోసుకుంటూ కొనసాగారు. ఈ సందర్భంగా ఫాదర్ కోల విజయరాజు శిలువను భుజాన మోశారు. అనంతరం ఆయన మాట్లాడారు. చేయని నేరానికి తాను శిలువలో మృతిచెందుతూ క్రీస్తు పలికిన ఏడు మాటలు గుర్తు చేశారు. మొదటి మాటగా తండ్రీ మీరేమి చేయుచున్నారో వీరికి తెలియదు క్షమించుమని అడిగారు. 2వ మాటగా నేడు నీవునాతో కూడా పరలోకంలో ఉందుమన్నాం, 3వ మాటగా అమ్మా ఇదిగో నీ కుమారుడు ఇదిగో నీతల్లి నాలుగో మాటగా నాదేవా నన్నెందుకు చేయివిడిచావు, ఐదవ మాటగా లేఖనము నెరవేరుచున్నట్లు నేను దప్పిక గొనుచున్నాను. ఆరవ మాటగా అంతయు సమాప్తమైనదన్నాడు. ఏడవ మాటగా తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను. అలాగే అన్ని సంఘాల చర్చిలలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి.

## ఆత్మకూరు వైసిపి పార్టి నూతన అధ్యక్షులుగా ఎన్ఎస్ సయ్యద్‌మీర్

**ఆత్మకూరు ఏప్రిల్ 07, ప్రభాతవార్త :** శ్రీశైలం నియోజక వర్గం ఆత్మకూరు పార్టి కార్యలయమునందు గౌరవనీయులు ఎమ్మెల్యే శ్రీ శిల్పా చక్రపాణిరెడ్డి గారు ఆత్మకూరు పార్టి పట్టణ నూతన అధ్యక్షులుగాఎన్ఎస్ సయ్యద్‌మీర్ గారిని అధికారికంగా ప్రకటించడం జరిగింది. అదేవిదంగా నూతనంగా పట్టణ అధ్యక్షుడు ఎన్ఎస్ సయ్యద్‌మీర్ గారికి మరియు గతంలో పనిచేసిన పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ గారికి ఎమ్మెల్యే శ్రీ శిల్పా చక్రపాణిరెడ్డి గారు సన్మానించడం జరిగింది. అదేవిదంగా నూతన పార్టి పట్టణ అధ్యక్షులుగా ఎంపికైనఎన్ఎస్ సయ్యద్‌మీర్ గారు గౌరవనీయులు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి గారిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గంఅబ్జర్వర్ సురెందర్‌రెడ్డిగారు, నియోజకవర్గం సమన్వయ కర్త శ్రీ శిల్పా భువనేశ్వర్‌రెడ్డి గారు మరియు మున్సిపల్ కౌన్సిలర్‌లు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## దేశంలోనే ఆదర్శ పాలన

**హొలహర్వి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ద్వారా ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందిస్తోందని బాపురం మాజీ సర్పంచ్ నాగేంద్ర, వైసిపి నాయకుడు చెన్నప్పలు అన్నారు. మండలంలోని బాపురం గ్రామంలో శుక్రవారం మా నమ్మకం జగనన్న కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సిఎం జగన్ తన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను 95శాతం హామీలు నెరవేర్చారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. రాబోవు రోజుల్లో మరింత లబ్దిని చేకూర్చేందుకు సిఎం జగన్ సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలంతా ఆయన్ను ఆశీర్వదించాలని కోరారు. పార్టీలు, కుల, మత, వర్గ విభేదాలు లేకుండ అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంక్షేమ సారథి పాలన మళ్లీమళ్లీ కావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని వారన్నారు. వైసిపి నాయకులు క్రిష్ణమూర్తి, బసవరాజు, పార్థన్న తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

**హొలహర్వి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొలహర్వి, బాపురం, అర్థగేరి, చింతకుంట తదితర గ్రామాల్లో శుక్రవారం భక్తిశ్రద్ధలతో క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే వేడుకలు జరుపుకున్నారు. ఉదయం క్రైస్తవులు ఉపవాస ప్రార్థనలతో ఏసుక్రీస్తును ఆరాధించారు. ఈ సందర్భంగా పాస్టర్ బాలరాజు మాట్లాడుతూ మానవులను పాపాల నుంచి రక్షించడానికి ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడని తెలిపారు. ప్రతిఒక్కరు ఏసుక్రీస్తును ఆరాధించి పాపక్షమాపణ పొందాలన్నారు. ప్రతిఒక్కరు ఏసుక్రీస్తు మార్గంలో నడవాలన్నారు. ఏసుక్రీస్తు సిలువ మరణం పొంది తిరిగి మూడవరోజున పునరుద్ధానుడై లేస్తారని ఆయన తెలిపారు. పాటలతో నృత్యాలతో ఏసుక్రీస్తును ప్రార్థించారు. సాయంత్రం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు భాస్కర్, జయరాజు, ఏసప్ప, జయపాల్, బాబు తదితరులున్నారు.

## ముగిసిన శ్రీ సోమేశ్వర స్వామి ఎద్దుల గిరిక పోటీలు

**ఆలూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అత్తిబెళగల్ గ్రామంలో వెలసిన శ్రీ సోమేశ్వర స్వామి రథోత్స వం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ఎద్దుల గిరిక బండి పోటీలు ప్రశాంతంగా జరిగాయి. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి 15సవర్ల వెండి మంత్రి జయరాం సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు విజేతకు అందచేశారు. రెండో బహుమతి గెలుపొందిన వారికి మిత్ర బ్రదర్స్ రామాంజి, వీరాంజిలు 10సవర్ల వెండిని అందించారు. ఈ సందర్భంగా దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ సోమేశ్వర స్వామి రథోత్స వం సందర్భంగా ఎద్దుల గిరిక బండి పోటీలు నిర్వహించడం శుభపరిణామన్నారు. ఈ పోటీలు నిర్వహించిన నిర్వాహకులు, గ్రామపెద్దలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగనన్న - ఎమ్మెల్యే

**బనగానపల్లె,ఏప్రిల్7,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు శుక్రవారం వైసీపీ ముఖ్య నాయకుల సమావేశాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా అబ్జర్వర్,ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కర్రా గిరిజారెడ్డి,చల్లా విఘ్నేశ్వరరెడ్డి,అవుకు జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మిలతో పాటు వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని ముత్తు మియా స్ట్రీట్‌లో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా జగనన్న ప్రభుత్వంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాల పనితీరు ఎలా ఉంది, వలంటీర్ వ్యవస్థ ద్వారా పథకాలు ఎలా అందుతు న్నాయి అంటూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమా



న్ని బనగానపనల్లె పట్టణంలోని ముత్తుమియా కాలనీ నందు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి జగన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయని ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.ప్రభుత్వ సంక్షేమ ఫలాల అమలు,పనితీరు బాగా ఉందని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.అలాగే మురికి కాలువలు కొత్తగా నిర్మించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి ప్రజలు తీసుకుని వెళ్లడంతో వెంటనే అధికారులకు ప్రతిపాదనలు తయారుచేయాలని ఆదేశించారు.

## అభివృద్ధి చేయడంలో దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి జగన్

-ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారని అభివృద్ధి చేయడంలో దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోయారని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలో కొండారెడ్డి బురుజు వద్ద ముఖ్యమంత్రి అదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్య క్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి జగనన్న సైనికులు, గృహసారధులు, వాలంటీర్లు ఇంటింటికి తిరిగి వివరిస్తారన్నారు. ఈకార్యక్రమం 14 రోజులు నిర్వహిస్తామన్నారు. ప్రతి కార్యకర్త, వైయస్ఆర్‌సీపీ ఇంచార్జీలు ఈకార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా 1.60 కోట్ల కుటుంబాలను నేరుగా కలుసుకునే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి నేటి నుంచి వైయస్ఆర్‌సీపీ శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగానే కర్నూలు నగరంలోదాదాపు 5 లక్షలకు పైగా ఉన్న ప్రజలను కలుసుకొని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామిలన్ని నేరవేరుస్తు వస్తున్నారన్నారు.

## రూ.2 కోట్ల వ్యయంతో నూతన 33/11 కెవి సబ్‌స్టేషన్‌కు భూమి పూజ



**నంద్యాల క్రైం ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణ ప్రథమనందీశ్వర దేవస్థానం సమీపంలో రూ.2 కోట్ల వ్యయంతో 33/11 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణానికి జిల్లా విద్యుత్‌శాఖ అధికారి రమణారెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి సబ్‌స్టేషన్‌కు భూమి చేశారు. జిల్లా ఏర్పడిన తరువాత నంద్యాల పట్టణంలో జనాభా పెరిగిపోతుంది. విద్యుత్ వినియోగదారులను దృష్టిలో వుంచుకొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, సమస్యలు తలెత్తకుండా సబ్‌స్టేషన్ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈసబ్‌స్టేషన్‌పూర్తి అయితే పద్మావతినగర్, మున్సిపల్ ఆఫీసు, పెద్ద బండ ప్రాంతాలకు ఎటువంటి అటంకాలు లేకుండా విద్యుత్ సప్లయి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, బెస్తసంఘం డైరెక్టరు చంద్రశేఖర్, విద్యుత్‌శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధునీకరణతో పార్కుపనులు



**నంద్యాల క్రైం ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా పట్టణంలో ప్రధానంగా 9 పార్కులను రెండు మిని పార్కులను అభివృద్ధి చేయడం జరిగిందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి తెలిపారు. పట్టణ ప్రజలకు మరింత అహ్లాదకర వాతావరణాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు. శుక్రవారం మున్సిపల్ టౌన్ హాల్ సమీపంలోని పార్కు అధునీకరణ పనులను కమిషనర్‌తో పాటు ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ తమీమ్, బెస్త సంఘం డైరెక్టరు చంద్రశేఖర్, సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకే జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం



**వెలుగోడు,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** రాష్ట్రంలో జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకే జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం అని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం స్టిక్కర్లను, పోస్టర్లను విడుదల చేసి ప్రారంభించారు. అనంతరం పట్టణంలో ఇంటింటికి తిరిగి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గతంలో కంటే మన ప్రభుత్వ పాలనలో ఎంతో మందికి ఎన్నో రూపాలలో మంచి జరగడం చూసామని, మన పిల్లల భవిషత్తు కోసం మళ్ళి జగనన్నను సి.యం.గా చేసుకోవాలన్నారు. గృహసారథులు, కన్వీనర్లతో కలిసి ఇంటింటికి వెళ్ళి ప్రజల అభిప్రాయం తెలుసుకున్నారు. వారి అనుమతితో ఇంటికి జగనన్నే మా భవిషత్తు స్టిక్కర్లను ఎమ్మెల్యే అతికించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

– ప్రభుత్వం ఆదుకోవాలంటున్న గ్రామస్తులు

**రచ్చుమర్రి(మంత్రాలయం),ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఓవ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన నగర్ల చిన్న నాగప్ప(39) అనే వ్యక్తి ఉదయం సమయంలో స్నానం చేసి దుస్తులను తమ ఇంటిలో ఉన్న ఇనుప కడ్డీకి ఆరవేయాలని ప్రయత్నించాడు.అయితే ఆ సమయంలో ఇనుప కడ్డీకి విద్యుత్ ప్రవాహం ఉండడంతో వ్యక్తికి విద్యుత్ షాక్ తగిలింది.ఈ సంఘటనలో వ్యక్తి అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు.కుటుంబ సభ్యులు గమనించేలోపు తుదిశ్వాస వదిలాడు.



(ఫైల్‌ఫోటో)

కుటుంబ పెద్దదిక్కు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.మృతునికి భార్య లక్ష్మి,ముగ్గురు పిల్లలు ఉన్నారు.మృతి చెందిన కటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.మాధవరం పోలీసులు కేసు నమోదు చేసుకొనిదర్యాప్తు చేస్తున్నారు.

## గుడ్‌ఫ్రైడే ప్రార్ధనలు నిర్వహించిన క్రైస్తవ సోదరులు

**ఆలూరు రూరల్,ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** గుడ్‌ఫ్రైడే సందర్భంగా శుక్రవారం క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మండల పరిధిలోని మొలగవల్లి,ఎం కొట్టాల,హత్తి బెళగల్,ముద్దనగేరి గ్రామాల్లో చర్చిలతో పాటు ఆలూరు సిఎస్ఐ,హోసన్న,ఆర్‌సిఎం చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆలూరు ఆర్‌సిఎం చర్చి,ఎం కొట్టాల,సిఎస్ఐ చర్చిల ఆధ్వర్యంలో క్రీస్తు సిలువను మోసుకుని ఊరేగింపు నిర్వహించారు. సిఎస్ఐ చర్చిలో రెవరెండ్ ఫాదర్ దేవదానం గుడ్‌ఫ్రైడే సందేశం అందచేశారు.

## కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కిరణ్‌కుమార్‌రెడ్డికి తగదు

**కర్నూలు విద్య, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతో 60 సంవత్సరాలు అనుబంధం కలిగిన ఆయన కుటుంబం ఈనాడు వృద్దాప్యంలో తల్లిని వదలినట్టు కాంగ్రెస్‌పార్టీని వదలివేయడం జరిగిందని కర్నూలు జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తా విమర్శించారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కన్నతల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలో చేరిన మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీపై విమర్శలు చేయడం ఆయన స్థాయికి తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ వీడి సొంత పార్టీని పెట్టుకొని ఎన్నికల్లో డిపాజిట్ దక్కదని భావించి తిరిగి కాంగ్రెస్ చేరి మళ్లీ రాజీనామా చేసి బిజెపిలో చేరిన కిరణ్‌కుమార్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. 1952 నుండి కిరణ్‌కుమార్‌రెడ్డి కుటుంబం కాంగ్రెస్‌లో ఉందన్న విషయాన్ని గుర్తించుకోవాలని ఆ పార్టీద్వారా నువ్వు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన నీవు పార్టీ విధానాలను విమర్శించడం తగదన్నారు. కాంగ్రెస్ గురించి నువ్వు మరోమారుమాట్లాడితే చరిత్రహీనుడవవుతావని మునిగిపోతున్న నావాలో చేరిన నువ్వు మునిగిపోక తప్పదన్నారు.

## జోన్ 4 సమీక్షా సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీసీ




**బనగానపల్లెరూరల్,ఏప్రిల్7,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నెల్లూరు పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి కళాశాల మైదానంలో శుక్రవారం జరిగిన టీడీపీ జోన్-4 సమావేశంలో ఒంగోలు,నెల్లూరు పార్లమెంట్‌ల కోఆర్డినేటర్,బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.అనంతరం నారా చంద్రబాబు నాయుడికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని అదే విధంగా ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేసిందన్నారు.ముఖ్యంగా యువతకు ఉద్యోగవకాశాలు కల్పించకపోగా గత టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చినటువంటి నిరుద్యోగ భృతిని కూడా ఇవ్వలేదని ఆయన ఎద్దేవా చేశారు.అదే విధంగా క్లస్టర్,యూనిట్ ఇన్‌చార్జ్‌లకు,మండల నాయకులకు దిశానిర్దేశం చేయడానికే ఈ సమావేశాన్ని జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిర్వహించారన్నారు.ఈ వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఇందుకు మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు.రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## వైభవంగా శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవం



**బేతంచెర్ల,ఏప్రిల్7,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది.ఈవో మద్దిలేటి ఆధ్వర్యంలో స్వామిఅమ్మవార్లకు వేకువజాము నుండే అర్చకులు,వేదపండితులు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,పూజలు నిర్వహించారు.అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కల్యాణ మండపానికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,మంగళవాయిద్యాల మధ్య స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అర్చకులు,వేదపండితులు తీసుకురావడం జరిగింది.అనంతరం లోక కళ్యాణార్థం నిర్వహించే కళ్యాణ తంతును వేదపండితులు కన్నులపండువగా నిర్వహించారు.భక్తులు స్వామిఅమ్మవార్ల కల్యాణాన్ని చూసి తరించిపోయారు.సాయంకాలం హనుమద్వాహనం పై శ్రీదేవి,భూదేవి సమేతుడైన స్వామివారు పట్టణ పురవీధుల గుండా మంగళవాయిద్యాల మధ్య ఊరేగారు.ఆయా వీధుల్లో భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.ఆయా కార్యక్రమాలలో పట్టణ ప్రముఖులు,మండల ప్రజలు పాల్గొన్నారు.

## ఉల్చాలలో పండుగలా జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం



**కర్నూలు రూరల్,ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉల్చాల గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం పండుగలా జరిగింది. శుక్రవారం కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కర్నూలు మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ,ఎంపిపి బొంతుల మునియప్పలతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా..అని అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏవైన సంక్షేమ పథకాలు రాలేదా..సమస్యలు ఏమైనా ఉన్నాయా..అని అడిగి జగన్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ప్రతిఒక్క కుటుంబంతో సమయం కేటాయించి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు వారి స్థితిగతులు తెలుసుకుని వారి ప్రశ్నలకు జవాబు ఇస్తూ వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని అక్కచెల్లెమ్మలు,అన్నదమ్ములు,అవ్వ,తాత,స్కూల్ పిల్లలు,కాలేజీ విద్యార్థులు, గర్భిణీస్త్రీలు,వికలాంగులు,రైతులు,చిన్న వ్యాపారులకు సంక్షేమ పథకాల ద్వారా వారి కుటుంబాల్లో సిఎం జగన్ వెలుగులు నింపారన్నారు. లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా నగదు జమవుతుందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పథకాలు మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టాడన్నారు. వైసిపి ప్రభుత్వంలో అర్హత ఉంటే చాలు సంక్షేమ పథకాలు వారి ఇంటికే అందుతున్నాయని దీనిని రాష్ట్ర ప్రజలందరు గుర్తిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు,ఉల్చాల సర్పంచ్ విద్యాసాగర్,మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ పసుపల భాష,తాండ్రపాడు చిన్న లక్ష్మన్న,వైసిపి పార్టీ సచివాలయ కన్వీనర్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం పాదయాత్రకు విశేష స్పందన

**ఆదోని,ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** యువ నాయకుడు నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రకు రాష్ట్ర ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని బిసి,వాల్మీకి సంఘం తెలుగు రాష్ట్రాల నాయకులు,తెదేపా లీగల్ సెల్ నాయకులు వీరన్ననాయుడు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ యువగళం పేరుతో నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర వైసిపి నాయకులకు దడ పుట్టిస్తుందన్నారు. రాష్ట్రంలో వైకాపాకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. రాష్ట్రంలోని వాల్మీకులు తెదేపాకు అండగా ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీతోనే వాల్మీకులకు న్యాయం జరుగుతుందని అలాగే రాష్ట్ర అభివృద్ధి కూడా తెదేపాతోనే సాధ్యమన్నారు. చంద్రబాబు నాయుడు గతంలోనే వాల్మీకుల సమస్యలను అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. తెదేపా ఆవిర్భావం నాటి నుండి వాల్మీకులను గుర్తించింది టిడిపినే అని గుర్తుచేశారు. కావున తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు న్యాయవాదులతో పాటు బిసి,వాల్మీకి,ఎస్‌టి,ఎస్‌టి,మైనార్టీలు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. 2024లో తెదేపాను అధికారంలోకి తీసుకొచ్చి నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకునే భాద్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు.



## పత్తికొండ-కర్నూలు నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే



**పత్తికొండ,ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** పత్తికొండ నుండి కర్నూలుకు వెళ్లే ఆర్టీసి బస్సును స్థానిక బస్టాండ్‌లో నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రత్యేక పూజలు నిర్వహించి లాంచనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులు ఈ బస్సు సర్వీసుని వినియోగించుకోవాలన్నారు. పత్తికొండ నుండి హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు,అనంతపురం,బళ్లారికి అనేక సర్వీసులు నడపాల్సి ఉందని ఈ సర్వీసులకు ప్రైవేటు యాజమాన్యాలు ఎవరైనా ఆర్టీసి డిపో యాజమాన్యాన్ని లేదా తనను సంప్రదించి బస్సులను లీజుకు నడుపుకోవచ్చని తెలిపారు. అనంతరం నూతన బస్సును ఎక్కి బస్టాండ్ సర్కిల్‌లో తిరిగి బస్సు కండీషన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్,బస్సు ఓనర్ తెర్నేకల్ దానమయ్య,ఎంపిపి నారాయణదాసు,మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,డాక్టర్ శరత్,టీచర్ సుధాకర్,మాలమహానాడు డివిజన్ అధ్యక్షుడు రమణ,మండల కన్వీనర్ కారం నాగరాజు,పల్లె ప్రతాప్‌రెడ్డి,వైసిపి నాయకులు మధు,మురళీ,ఆర్టీసి అధికారులు తదితరులున్నారు.

## 'ఇంటింటికీ సంక్షేమ పథకాలు - అంబటి గుర్విరెడ్డి'



**చింతలాయవల్లె(కొలిమిగుండ్ల), ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనని వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి పెర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మానమ్మకం కార్యక్రమాలను అంబటి గుర్విరెడ్డి సోదరులు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి వారికి అందిన సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంట్లోనూ ఏదో ఒక పథకం ద్వారా లబ్ది పొందిన కుటుంబాలే అధికంగా వున్నాయని అంబటి గుర్విరెడ్డి పెర్కొన్నారు. నాలుగేళ్లలో 95శాతం అమలు చేసిన ముఖ్యమంత్రిగా జగన్ రికార్డు సృష్టించారని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నాగవేణి, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, అంబటి చంద్రమోహన్‌రెడ్డి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. మరోవైపు బందార్లపల్లె గ్రామంలో గ్రామ వైసీపీ నాయకులు రామచంద్రుడు, శివరామిరెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మానమ్మకం కార్యక్రమం నిర్వహించారు.

## సంగమేశ్వరుడిని దర్శించుకున్న తెలంగాణ విద్యుత్‌శాఖ అధికారులు

**కొత్తపల్లి, ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** సప్తనదుల సంగమేశ్వరుడిని తెలంగాణ విద్యుత్ శాఖ విజిలెన్స్ జనరల్ మేనేజర్ కృష్ణస్వామి దంపతులు దర్శించుకున్నారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు సంగమేశ్వరం వేపదారు లింగం దర్శించుకొని జలాభిషేకం, కుంకుమార్చన అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ సంగమేశ్వరం విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు లైన్‌మేన్ శీలం మునిస్వామి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

**మంత్రాలయం,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు క్రైస్తవ సోదరులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ముఖ్యంగామండల పరిధిలోని మాధవరం,మాలపల్లి, సింగరాజనహళ్ళి,రచ్చుమర్రి,వగరూరు,వి.తిమ్మాపురం,బూదూరు,సూగూరు,చిలకలడోణ,కల్లుదేవకుంట,మంత్రాలయం,చెట్నహళ్ళి,రాంపురం,కాచాపురం తదితర గ్రామాల్లో ఈ వేడుకలను క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు ఆచరించారు.డిసి వేదనాయకం,సంఘకాపరులు రాజన్న ఆధ్వర్యంలో మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు చర్చిలలో యేసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు విలువైన మాటలను ధ్యానించారు. ప్రపంచ మానవాళి పాప పరిహారార్థం యేసుక్రీస్తు సిలువపై తన ప్రాణాన్ని బలి అర్పించినట్లు తమ వాక్య సందేశంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు సురేష్,జగన్నాథ్,హానోకు, పౌలు,ఇసాకు, జయరాజు,అశోక్ అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాయా..

-పాలనపై ఇంటింటికి వెళ్లి విచారణ..

**కోసిగి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అందరికి అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందాయా అంటూ గృహసారదులు, కన్వీనర్లు, వాలంటర్లు అందరు కలసి ఇంటింటికి ప్రచారం చేస్తూ విచారణ చేపట్టారు.. శుక్రవారం నుండి ప్రారంభమయిన జగన్ నీవే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని మండలంలో అన్ని సచివాలయాల పరిధిలో ఉంటున్న ప్రతి ఇంటికి వెళ్లి నాయకులు విచారణ చేపట్టారు.. ఈ సందర్భంగా మండల ఇంచార్జీ మురళిమోహన్‌రెడ్డి, పలు సచివాలయాల పరిధిల్లో పర్యటించారు.. ఇందులో భాగంగా ఒకటవ వార్డు పరిధిలో ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి జగనన్న స్టిక్కర్ అతికించి, ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాల కాలెండర్‌తో పాటు జగన్‌కు సెల్‌ఫోన్ చేసేలా నంబరును అందించారు.. అంతేకాక మాజీ జెడ్‌పిటి దళవాయి మంగమ్మ, ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ బోర్డు సభ్యులు బుళ్లి నరసింహులు, కన్వీనర్లు దత్త కుమార్, వార్డు సభ్యులు, వాలంటరీలు, తదితరులు పాల్గొన్నారు..

## 'భక్తిశ్రద్దలతో శుభ శుక్రవారం వేడుకలు'

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవ సోదరులు శుభ శుక్రవారం వేడుకలను శుక్రవారం అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. లోకకల్యాణార్థం జన్మించిన ఏసుప్రభువు పాపులరక్షణ కోసమే శిలువ వేయడడ్డాని క్రైస్తవసోదరుల నమ్మకం. దీంతో క్రైస్తవ సోదరులు గుడ్‌ఫ్రైడేను ఏంతో ప్రాధాన్యత కలిగిన పర్వదినంగా భావించి వేడుకలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తోంది. మండలంలోని కనకాద్రిపల్లె, కల్వటాల, కొలిమిగుండ్ల, బెలుం, నందిపాడు, తిమ్మనాయినిపేట, తుమ్మలపెంట తదితర అన్ని గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఏసును అరాధించారు. ఈ సందర్భంగా మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని సిఎస్ఐ, బేతనియ, హోసన్న తదితర ప్రార్థనామందిరాలకు చెందిన నిర్వాహకులు శిలువను మోస్తు భక్తిశ్రద్దలతో వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతికకార్యక్రమాలను పలువురిని అకట్టుకున్నాయి. అయా గ్రామాల్లోని ప్రార్థనా మందిరాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి.

## విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

-పరిశ్రమలు, నైపుణ్యం, ఆర్థిక వ్యవస్థ అనే అంశాలపై శిక్షణ

**నంద్యాల విద్య, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** విద్యార్థులు ఉద్యోగాలు రానిసమయంలో వ్యాపార వేత్తలుగా ఎలా ఎదగాలి అనే అంశాలను చర్చాపూర్వకంగా రామకృష్ణ పిజి కళాశాలలో కృష్ణదేవరాయ యూనివర్సిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ప్రొఫెసర్ కె నాగభూషణం రాజు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరామకృష్ణ ఇన్నోవేషన్ మరియు ఇంకుబేషన్ కార్యక్రమంలో ప్రొఫెసర్ సాయికృష్ణ అధ్వర్యంలో పిజి కళాశాల అధిపతి డా.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన డైరెక్టరు హేమంతరెడ్డి అధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చురుగ్గా వినూత్నంగా అలోచించాలని ఉద్యోగాలు, ఉద్యోగ అర్హతల గురించి వివరిస్తు లక్ష్యాలను కలిగి వున్న విద్యార్థులు లేని విద్యార్థుల మధ్య తేడాను వివరించారు. ఒక అలోచనా విధానంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. మనం పూర్తిగా అలసిపోయినప్పుడు నిష్క్రమించకుండా చిన్న బ్రేక్ తీసుకొని ముందుకు సాగితే మనమీద నమ్మకం పెరిగిపోతుందన్నారు. అభ్యాసం మనకు మరిత జ్ఞానాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్యానల్ డిస్కర్షన్‌లో పలు ప్రశ్నలకు సమాధానాలు తెలిపారు. చీఫ్ అపరేటింగ్ అఫీసర్ దుర్గాప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యాపారవేత్తలుగా రాణిస్తు పరిశ్రమలు 4.0 గురించి వివరించారు. వ్యాపార నిర్వహణ అధునిక ఆర్థిక వ్యవస్థ ఎలా ఉపయోగిస్తుందనే అంశంపై వివరించారు. సమావేశంలో షాహిన్, సాయి కృష్ణ, నాగభూషణ రాజుతో పాటు డా.పి జ్యోతి ప్రిన్సిపాల్ సుబ్బయ్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న

**నంద్యాల క్రైం ఏప్రిల్ 7, ప్రభాతవార్త** : జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే అన్న ప్రజా ప్రతినిధులతో ప్రజల్లోకి గృహసారధులు అడుగులు వేస్తున్నారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ పిపి నాగిరెడ్డి పేర్కొన్నారు. వైయస్‌జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి నేటి వరకు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో ప్రభుత్వంపై వైయస్ పార్టీ, జగనన్న పాలన వైఖరిని అభిప్రాయం తెలియజేసేందుకు గృహసారధుల వ్యవస్థ ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల మంది గృహసారధులు 1.60 కోట్ల గడపలను తాకడమే లక్ష్యంగా ఎంచుకుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన కార్యక్రమాలు, పథకాల అభివృద్ధి కార్యక్రమాలు గత టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన కార్యక్రమాల మధ్య వ్యత్యాసం చుసుకుంటూ ప్రతి గడపను తాకి ప్రజల నుంచి అభిప్రాయం సేకరించి ఒక ప్రతిష్టాత్మకమైన బృహత్తర కార్యక్రమాన్ని నేటి నుంచి 14 రోజులు పాటు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా నంద్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే నేతృత్వంలో గృహ సారధుల కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే గృహసారధుల వెంట గడప గడకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం జగనన్న పాలనపై ప్రజల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వం మేలు చేస్తే మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రజా ప్రభుత్వమన్నారు.



మీ కోసం అభివృద్ధి చేయడం నిరంతరం పరితపించే ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల్లో గృహసారధుల వ్యవస్థ ద్వారా అడుగులు వేస్తున్నామని తెలిపారు. వైసీపీ పార్టీ సిద్ధాంతాలకు, పార్టీ అదినాయకత్వానికి స్థానిక నాయకులు కన్వీనర్లు అదేశానుసారంగ పార్టీ వెన్నముకగా పనిచేస్తారని తెలిపారు. పట్టణంలో ముగ్గురు కన్వీనర్లు, మండలాలకు ముగ్గురు కన్వీనర్లను ఏర్పాటు చేశామన్నారు. గృహసారదులు ప్రజల నుంచి అభిప్రాయం సేకరించడం జరుగుతుందన్నారు. జగనన్న ప్రభుత్వం పనితీరు నచ్చితే మిస్‌కాల్ ఇవ్వాలని కోరారు. గృహసారధుల సర్వే అధారంగా స్పష్టమైన అభిప్రాయాన్ని వెల్లడిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పాంషావలి, బెస్తసంఘం డైరెక్టరు చంద్రశేఖర్, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టరు సునీతా అమృతరాజ్, వైసీపీ నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి, బసవేశ్వర్‌రెడ్డి, పి రాజశేఖర్ రెడ్డి, సుబ్బరాయుడు, సన్నాల సాయిరామ్ రెడ్డి, అమీర్‌బాష, అమృతరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనకు అంతిమ గడియలు..

**-రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యం**
**-మాజీ మంత్రి ఫరూక్, ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి**

**నంద్యాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో టిడిపి పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఏవరు అడ్డు వచ్చినా, ఎన్నికుయుక్తులు పడినా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాక తప్పదని టిడిపి సీనియర్ నాయకులు,పొల్యూట్‌బ్యూరో సభ్యులు మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ప్రముఖ సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఫరూక్, సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి కలిసి చర్చించారు. తులసిరెడ్డి టిడిపి పార్టీలో చేరేందుకు భారీ ఎత్తున సన్నాహాలు జరిగాయి. ఇటీవల కాలంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి పార్టీలో చేరేందుకు గ్రీన్ సిగ్నల్ కూడ లభించింది. నంద్యాల నియోజకవర్గంలో తనదంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్నారు. కొత్తపల్లె సొంత గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా రాజకీయ కుటుంబంగా వెలుగొందుతుంది. టిడిపి గెలుపునకు తులసిరెడ్డి వర్గం చేయూతనిస్తే గెలుపుతథ్యమనే భావనలో టిడిపి అదిష్టానం భావిస్తుంది. ఈకోవలోనే శుక్రవారం ఫరూక్‌తో చర్చలు జరిపారు. ఎన్నికలసమయంలో టిడిపి పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు కలిసి కట్టుగా కృషిచేయాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. ఏవరు అడ్డువచ్చినా ఏ శక్తులు టిడిపి విజయాన్ని అపలేవని నంద్యాల పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ స్థానాలు టిడిపి కైవసం చేసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్ సీనియర్ సిటిజన్ చింతల సుబ్బరాయుడు, వాల్మీకి నాయకుడు చాబోలు మంద గుర్రప్ప, పబ్బూరి కృష్ణ, న్యాయవాది డా.జి బాలస్వామి, బొచ్చు నాగేశ్వర్‌రెడ్డితోపాటు టిటిఆర్ అసోసియేట్ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## వార్త కథనానికి స్పందన..

**- ఇటుకల బట్టీలపై అధికారులు తనిఖీలు**



**ఎమ్మిగనూరు క్రైం,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** ఇటుక దందా ఇష్టారాజ్యం అనే కథనం వార్త దినపత్రికలో మార్చి 14వ తేదిన ప్రచురితమైంది. వార్త కథనానికి స్పందిస్తూ ఎమ్మిగనూరు పట్టణంలోని ఆయా శాఖల నుంచి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలపై తహశీల్దార్ జయన్న, మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డిల అధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఇటుక బట్టీల పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆయా శాఖల నుంచి ఇటుక బట్టీల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, అప్పటి వరకు బట్టీల నిర్వాహకులు ఇటుకలను తయారు చెయ్యకూడదని ఆదేశాలు జారీ చేశారు. ఇటుక బట్టీల్లో కార్మికులకు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని, కార్మికుల పిల్లలను పనిలో పెట్టకోకుండా బడిలో చేర్చాలని హెచ్చరించారు. అధికారుల ఆదేశాలను భేఖాతర్ చేసి అనుమతులు లేకుండా ఇటుకలను తయారు చేస్తే ఇటుక బట్టీల నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జగనన్నే మా భవిషత్తు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన జగనన్నే మా భవిషత్తు కార్యక్రమాన్ని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ప్రారంభించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల ద్వారా పథకాలు పచ్చ చొక్కాల వారికి దక్కేవని, అయితే జగనన్న నాలుగు ఏళ్ళ పాలనలో కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అంధించామని దీనిపై ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు గృహారథ సారధులు, కన్వీనర్లు ప్రజల నుండి అభిప్రాయాలను తెలుసుకునేందుకు జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం అని ఆయన స్టిక్కర్లను, పోష్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన పట్టణంలోని 18వ వార్డులో పర్యటిస్తు ప్రతి ఇంటి పెద్ద వద్ద మాట్లాడుతు ఇంతకు ముందు పాలనతో పోల్చుకుంటే జగనన్న పరిపాలనలో మీకు మీ కుటుంబానికి మంచి జరిగిందా, మన రాష్ట్రంలో ప్రతి ప్రాంతానికి, ప్రతి సామాజిక వర్గానికి, ప్రతి కుటుంబానికి గతంలో కంటే జగనన్న పాలనలో ఎక్కువ మంచి జరిగిందా, గత ప్రభుత్వంలో కన్నా జగనన్న ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పింఛన్, అమ్మఒడి, ఆసరా, చేయూత వంటి అనేక పథకాల డబ్బును నేరుగా మీ ఖాతాలలోకి వేయడం లేదా వాలెంటీర్ల వ్యవస్థ ద్వారా నేరుగా మీచేతికి అంధించడం బాగుందా, నేడు మన జగనన్న పాలనలో అమలు చేస్తున్న అనేక సంక్షేమాభివృద్ధి పథకాలను భవిషత్తులో కూడా కొనసాగించాలని అనుకుంటున్నారా, జగనన్న పాలనలో అమలవుతున్న ఈ సంక్షేమ పథకాలు భవిషత్తులో కూడా కొనసాగించడానికి మీరు జగనన్నపై నమ్మకం వుంచి మద్దతు ఇస్తారా అనే అయిదు ప్రశ్నలను వేసి వారి నుండి జవాబు కోరగా దాదాపు అందరు పాలన బాగుందని మద్దతు తెలిపారు.. ఇంటివారి అనుమతితో ఎమ్మెల్యేనే స్వయంగా జగనన్నే మా భవిషత్తు స్టిక్కర్లను 15 ఇళ్ళకు అతికించారు. వార్డులో పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు నాయకులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని హారతులు ఇచ్చి ఆయన ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, నందికొట్కూరు సింగిల్ విండో ఛైర్మన్ సగినేల ఉశేనయ్య, బ్రాహ్మణకొట్కూరు సింగిల్ విండో ఛైర్మన్ హారిసర్వోత్తమరెడ్డి, కౌన్సిలర్లు ధర్మారెడ్డి, జాకీర్ హుశ్సేన్, దేశెట్టి సుమలత, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటరమణ, దామగట్ల ఏసురత్నం, కొణిదేల సర్పంచ్ కొంగర నవీన్, వైకాపా నాయకులు రిటైర్డ్ ఎస్సై జాన్, తమ్ముడపల్లి విక్టర్, బిజినవేముల మహేష్, శాతనకోట వెంకటేశ్వర్లు, ఉదయ్‌కిరణ్‌రెడ్డి, పట్టణ మహిళా కార్యదర్శి డా.వనజ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజలు చంద్రబాబు పాలనను కోరుకుంటున్నారు

**- ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ**



**ఆలూరు,ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం తథ్యమని ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం జాతీయ నాయకులు నారా లోకేష్‌బాబు అనంతపురం జిల్లా సింగనమాల నియోజకవర్గంలోని గార్లదిన్నె గ్రామంలో చేపడుతున్న యువగళం పాదయాత్రలో ఆమె పాల్గొన్నారు. అలాగే ఆలూరు నియోజకవర్గంలోని సమస్యల గురించి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగేళ్ల వైకాపా పాలనలో రాష్ట్ర ప్రజలు విసుగుచెంది చంద్రబాబు పాలన కోరుకుంటున్నారన్నారు. నారా లోకేష్ పాదయాత్ర విజయవంతంగా సాగడంతో వైకాపా నేతలు భయపడుతున్నారన్నారు. ప్రజల పన్నుల సొమ్ముతో అన్ని పథకాలకు డబ్బులు పంపిణీ చేస్తూ ఏదో సొంత డబ్బు ఇస్తున్నట్లుగా ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ యువ నాయకులు రఘుప్రసాద్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఆదాం,ఆలూరు మండల కన్వీనర్ అశోక్ యాదవ్,కోట్ల యూత్ ఉగాది రాము పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తుపై ఎమ్మెల్యే, మేయర్ సమాలోచనలు



**కల్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమంపై శకుంతల కళ్యాణ మండపంలో శుక్రవారం విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే స్టిక్కర్‌ను అవిష్కరించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు ప్రజల్లోకి వెళ్లాలి అనే విషయాలను వారి వారి సచివాలయ పరిధిలో వున్ను కుటుంభ్యలతో ఎలా మాట్లాడాలి, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా అన్న వాటిని పరిశీలిస్తు వారితో కాసేపు ముచ్చటించిన అనంతరం వారి సమక్షంలోనే వారి ఇంటికి మానమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్‌ను అతికించాలని సూచించారు. విలేఖరుల సమావేశం అనంతర మేయర్ ప్రాతినిద్యం వహిస్తున్న 19వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మేయర్ బి వై రామయ్య స్వయంగా కొన్ని ఇళ్ళను సందర్శించి వారితో కాసేపు మాట్లాడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తు ఈసారి కూడ మన జగనన్నకు మీ సంపూర్ణమద్దతు తెలపాలని కోరారు. అనంతరం వారి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్‌ను అతికించి ముందుకు సాగారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుక, డిఏఏబి ఛైర్మన్ బెల్లం మహేశ్వర్‌రెడ్డి, కర్నూలు నగర మార్కెట్‌యార్డు ఛైర్మన్ మీదివేముల ప్రభాకర్‌రెడి ఏపి వీరశైలీ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టరు నల్లబోలు గోపాల్‌రెడ్డి, తెలుగు అకాడమి డైరెక్టరు వై సుధ, పలువురు కార్పొరేటర్లు, జేసిఎస్ ఇంచార్జీలు, నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

**కర్నూలు విద్య, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** కల్లూరు మండలంలోని పందిపాడు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాని పాణ్యంమాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జీ గౌరు చరితారెడ్డి శుక్రవారం నిర్వహించారు. తెదేపా అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అడిగి తెలుసుకొని కరపత్రాలు పంపిణి చేశారు. రాబోయే ఎన్నికల్లో వైకాపాను ఓడించి తెదేపాను గెలిపించాలని రాష్ట్రాభివృద్ధి కేవలం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు. అమరావతే రాజధానిగా ఏర్పడితే పరిశ్రమలు వస్తాయని దీంతో నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు డి రామాంజనేయులు, మాజీ మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ దేవేందర్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు శేఖర్ చౌదరి, ఆంజనేయులు, శివశంకర్, ఆంజి చౌదరి, ఆకెపోగు వెంకటస్వామి, కె పార్వతమ్మ, కాసాని మహేష్‌గౌడ్, కె మధు, ధనుంజయ, రవి, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, బాష, నెరవాడ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



## జగనన్నే మా భవిష్యత్



**ఆత్మకూరు ఏప్రిల్ 07, ప్రభాతవార్త :** శ్రీశైలం నియోజక వర్గం ఆత్మకూరు పార్టి కార్యలయంనందు గౌరవనీయులు ఎమ్మెల్యే శ్రీ శిల్పా చక్రపాణిరెడ్డి గారు మానమ్మకం నివ్వే జగన్ అనే కార్యక్రమంపై పత్రిక సమావేశమును గౌరవనీయులు ఎమ్మెల్యే శ్రీ శిల్పా చక్రపాణిరెడ్డి గారు ఏర్పాటుచేయడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతు వైసిపి పార్టి చేసిన కార్యక్రమాల గురించి ప్రజల దృష్టికి తీసుకొని పోవాలని ప్రతి ఇంటికివెళ్ళి తెలియపరచాలని రా భోయే ఎలక్షన్‌లో మంచి మెజార్టితో గెలుపొంది,మల్లి మన జగన్ అన్నను గెలిపి ంచుకోవాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజక వర్గంఅబ్జర్వర్ సురెంధర్ రెడ్డి,నియోజక వర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి,మరియు గృహసారదులు, నాయకులు సచివాలయ కన్వినర్‌లు కార్యకర్తలు పెద్దఒత్తున పాల్గోన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి యువకుడు మృతి

**ఎమ్మిగనూరు క్రైం,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** విద్యుత్ తీగలు తగిలి యువకుడు గౌస్ (19) మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కడిమెట్ల గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు కడిమెట్ల గ్రామంలో నివాసం ఉంటున్న వలి,ఉసేన్‌బీలకు ఇద్దరు కుమారులు పెద్దకుమారుడు గౌస్, రెండవ కుమారుడు దూద్‌పీరా సంతానం. ఇద్దరు కుమారులు చదువు మధ్యలో నిలిపివేసి కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే నూతన ఇల్లు నిర్మిస్తున్నారు. ఇంటి ముందు ఉన్న చెట్లు కొమ్మలు అడ్డంగా ఉండటంతో వాటిని తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి విద్యుత్ షాక్ గురై కిందకు పడిపోయాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో కుటుంబ సభ్యులు కన్నీరు,మున్నీరు పెట్టుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పదవులు ఇచ్చినా, ఇవ్వకపోయినా పార్టీ మారను

**- గుండెల్లో వైయస్ఆర్, జగన్ గూడుకట్టుకున్నారు**
**- వైసీపీ కేంద్రపాలక మండలి సభ్యులు మల్కిరెడ్డి**



**నంద్యాల విద్య, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రాజకీయాల్లో ఉన్నంత వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి వెంటే నడుస్తానని రెండవసారి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌ను చూడడమే నా లక్ష్యమని వైసీపీ కేంద్ర నిర్వాహక మండలి సభ్యులు మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బొమ్మలసత్రంలోని కూల్ మినరల్‌వాటర్ కేంద్రాన్ని ప్రారంభించి గుడ్‌ఫ్రైడ్ సందర్భంగా ప్రజలందరికి ఉచితంగా పానకం అందించారు. ఈసందర్భంగా విలేఖరులతో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో రంగప్రవేశం చేసినప్పటి నుంచి వైయస్ కుటుంబంపై అభిమానం ఉందని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి నా గుండెల్లో ఉన్నారని వైయస్ జగన్‌కు ప్రాణమిస్తామన్నారు. ముఖ్యమంత్రి వైస్ జగన్ పేదప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. బొమ్మలసత్రంలో ఇంటివద్ద నుంచి ఆయనకు పూలవర్షం కురిపిస్తు అభిమానులు రోడ్డు వెంటన నృత్యాలు చేస్తు జై జగన్, జై మల్కిరెడ్డి అనే నినాదాలతో ఆప్రాంతమంతా దద్దరిల్లి పోయింది. గత పదిసంవత్సరాలుగా వేసవికాలంలో కూల్ మినరల్ వాటర్ కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నామన్నారు. పట్టణంలోని రద్దీగా ఉన్న పలు ప్రదేశాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వెనుకాడనన్నారు. ఇంకా పట్టణంలో ఎక్కడ అవసరమైతే అక్కడ ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవాకార్యక్రమాలు చేస్తామని పదవులు ముఖ్యం కాదని ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిమెంటు ప్రసాద్‌రెడ్డి, సురేష్, బ్రహ్మారెడ్డి, మోహన్‌కుమార్, ఉశేన్, బాలకృష్ణారెడ్డి, కాశీం, అబ్దుల్లా, జమాల్, ఉత్తేజ్, గణేష్, వెంకటేశ్వర్లు యాదవ్, సంజీవరెడ్డి, మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులను సన్మానించిన వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన ఛైర్మన్



**కర్నూలు రూరల్,ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** నాగలాపురం సుంకులా పరమేశ్వరి దేవత తిరునాల సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు శుక్రవారం అమ్మాయిలకు కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనలో 15మంది కూచిపూడి నృత్య కళాకారులకు అమ్మవారి ఆలయ ప్రాంగణం నందు వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన ఛైర్మన్ బేతం కృష్ణుడు ముఖ్యఅతిథిగా హాజరై సుంకులా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆలయ ఛైర్మన్ రాజ్‌కుమార్ సేతుపతి, నాగలాపురం ఎస్ఐ సోమ్లా నాయక్‌లు అమ్మాయిలు చేసిన నృత్యాలను తిలకించి వారికి రాజ్‌కుమార్ సేతుపతి తల్లి పేరు మీద మొమెంటోలను అందచేశారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం సుంకులా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ఈఓ దినేష్,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా చేరే విధంగా చర్యలు తీసుకోవాలి

**- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**



**ఆదోని,ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదప్రజలకు నేరుగా చేరేవిధంగా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే వై సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సాయి ప్రారంభించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే సాయి మాట్లాడుతూ జగనన్న నీవే మా నమ్మకం మా భవిష్యత్తు అనే కార్యక్రమంలో గృహసారథులు,సచివాలయ కన్వినర్లకు సూచలిచారు. ప్రజల్లో మమేకమై తిరుగుతూ గత ప్రభుత్వం కంటే మన జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలకు నేరుగా అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వాలు జన్మభూమి అనే కమిటీని పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టి వాళ్ల జీవితాలను అధోగతి పాలు చేశారన్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రతిఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. జగనన్నే మా నమ్మకం..మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా ప్రతి వార్డులో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా..లేదా..ఒకవేళ రాకపోతే దానికి సంబంధించిన సమాచారం తీసుకుని సంబంధిత అధికారి ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా చేరేలా చూడాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి సంక్షేమ పథకాలు పెట్టలేదని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించే దిశగా సిఎం జగన్ వేసిన అడుగులు అద్భుతమని ఎమ్మెల్యే సాయి అన్నారు. పేదలకు అన్యాయం జరుగకుండ చూడాల్సిన భాద్యత సచివాలయ కన్వినర్లు,గృహసారథులతో పాటు ప్రతిఒక్క కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదన్,వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా,మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత,వైస్ ఛైర్మన్ నరసింహులు,మార్కెట్‌యార్డు ఛైర్మన్ గౌస్,వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, స్టేట్ డైరెక్టర్లు రేణుక,మంజుల,అహ్మద్ భాషా,కౌన్సిలర్లు సురేష్,ఇంతియాజ్,జిల్లా వర్ఫ్‌బోర్డు ఛైర్మన్ నియాజ్ అహ్మద్ తదితరులున్నారు.

## యువగళం పర్యటనను విజయవంతం చేయండి

**- మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు**



**ఆదోని,ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు అన్నారు. శుక్రవారం మీనాక్షినాయుడు నివాసంలో లీగల్ సెల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి లీగల్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వైఆర్ మల్లికార్జున,అధికార ప్రతినిధి ఎం జనార్ధన్,రాష్ట్ర వాల్మీకి సంఘం నాయకులు,లీగల్ సెల్ నాయకులు వీరన్ననాయుడు,పి రాజేంద్రప్రసాద్,అబ్దుల్ అన్సారీ,తాయన్న,దేవరాజు,పద్మదేశాయి,ఉమాకుమార్,రామకృష్ణ,మాజీ ఏజిపి కాశింవలి,హనుమేష్,మస్తాన్ వలి,నాగేంద్రయ్యలు హాజరయ్యారు.మీనాక్షినాయుడు మాట్లా డుతూ మొన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్రంలో లీగల్ సెల్ ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. కావున లీగల్ సెల్ వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల రెండో వారంలో యువ నాయకుడు నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర కర్నూలు జిల్లాకు చేరుకోనుంది కావున లీగల్ సెల్ నాయకులు పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. లీగల్‌గా ఎలాంటి సమస్యలు రాకుండ అన్ని సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

## రంగనాథ మన్నించు ..సైజ్ తక్కువ టెంకాయలను సమర్పిస్తున్నామ్

**భక్తులకు మూడు లడ్డులు రూ.50లకు అంటగడుతున్న కాంట్రాక్టర్**

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** రాయలసీమలోనే ప్రసిద్ధి చెందిన రంగనాథస్వామి జాతరలో టెంకాయల వేలం దక్కించుకున్న కాంట్రాక్టర్ భక్తులకు కుళ్లిపోయిన, తక్కువ సైజ్ కొబ్బెరకాయలు అంటగడుతున్న దేవస్థానం అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. తర్తూరు శ్రీరంగనాథస్వామి జాతర సందర్భంగా ఆలయ ఛైర్మన్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేలం పాటలో కొణిదేల గ్రామానికి చెందిన బాలన్న టెంకాయల వేలం పాట పాడి రూ.3,41,000 దక్కించుకున్నారు. టెంకాయల వేలం పాటలు పాడే సమయంలోనే మీడియం సైజ్ టెంకాయ ఒకటి 25 రూపాయల చొపున విక్రయించాలని షరత్తులు విధించారు. అయితే కాంట్రాక్టర్ జాతర ప్రారంభమైన తర్వాత మీడియం సైజ్ టెంకాయలకు బదులు సన్నని కొబ్బెర కాయలు తెచ్చి విక్రయించడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా కుళ్లిపోయిన కాయలు అమ్మిసొమ్ము చేసుకుంటున్నారు. కుళ్లిన టెంకాయలు అంటగట్టిన కాంట్రాక్టర్‌తో భక్తులు వాగ్వివాదానికి దిగుతున్నారు. టెంకాయలు బయటి నుండి తెచ్చుకునేందుకు అనుమతి లేకపోవడంతో భక్తులు విధిలేని పరిస్థితుల్లో అక్కడే కొనుగోలు చేయాల్సి వుస్తుంది. కాంట్రాక్టర్ స్వార్థంతో సైజ్ తక్కువ, కుళ్లిన కాయలు విక్రయిస్తున్న పట్టించుకునే నాథుడే లేదు. అదే విధంగా శ్రీ స్వామి వారి లడ్డు విక్రయాలకు టెండర్ వేయగా బాలన్న రూ.91 వేలకు దక్కించుకున్నారు. వేలం పాటల్లో సమయంలోనే 75 గ్రాములు లడ్డు రూ.15 లకు విక్రయించాలనే షరతులు విధించారు. అయితే వాటిని భే ఖాతర్ చేస్తూ మూడు లడ్డులు రూ.50 లకు అంటగడుతున్నారని భక్తులు తెలిపారు. దీంతోపాటు లడ్డు మాత్రమే విక్రయించాల్సిన కాంట్రాక్టర్ లడ్డుతోపాటు గారే కూడా ఖచ్చితంగా కొనాల్సిందేనని లేకపోతే లడ్డు ఇవ్వమని హుకుం జారీ చేస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వేలం పాటల్లో లేని గారే విక్రయాలను నిలుపుదల చేయాలని, మీడియం సైజ్ టెంకాయాలను విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.





## గూళ్యంలో పిచ్చికుక్కల స్వైరవిహారం

**- పిచ్చికుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు.. చికిత్స కోసం బళ్లారికి తరలింపు**



**హోలహర్వి,ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. శుక్రవారం గూళ్యం గ్రామంలో వడ్డే పాపన్న అనే వ్యక్తి బహిర్భూమికి వెళ్తుండగా పిచ్చికుక్కలు ఆ వృద్ధుడిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. అలాగే అదే గ్రామానికి చెందిన గాదిలింగమ్మ, అంపమ్మ అనే వృద్ధులను పిచ్చికుక్కలు దాడి చేసి గాయపరిచాయి. పిచ్చికుక్కల దాడిలో గాయపడిన ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో బళ్లారి ఓపిడి ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయని పలుమార్లు పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గత నెలరోజుల క్రితం 10మంది చిన్నపిల్లలను కూడా పిచ్చికుక్కలు దాడి చేసి గాయపరిచాయని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పిచ్చికుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.